
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
శనివారం 12 ఆగస్టు 2017 | 20



ఓటరు నమోదుపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

- ఇంటింటా ఓటర్ల జాబితా సవరణలు చేపట్టాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

7

ఊరట



జిల్లాలో వాన విస్తారంగా కురవకపోవడంతో సందిగ్ధంలో ఉన్న రైతులకు... మూడురోజులుగా కురిస్తోన్న ఓ మోస్తరు వర్షాలు ఊరటనిచ్చాయి. వరుణ దేవుడు కరుణించడంతో అన్నదాతలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైయ్యారు. జిల్లాలో బుధవారం 13.04 మి.మీ.ల సాధారణ వర్షపాతం నమోదైంది. అదేవిధంగా గురువారం 31మి.మీ., శుక్రవారం 18.05మి.మీ.ల వర్షం కురిసింది. మూడు రోజుల్లోనే సాగు విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. జిల్లాలో 7081 హెక్టార్లకు 6500 హెక్టార్లలో పంటలను సాగుచేస్తున్నారు. భూగర్భ జలాలు పెరగడంతో రైతులు ఎకువగా శాతం ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తున్నారు.

వార్త 20లో...

- కరుణించిన వరుణుడు
- జోరుగా నాట్లు...
- మూడు రోజులుగా జిల్లావ్యాప్తంగా కురుస్తోన్న వర్షాలు
- 7081 హెక్టార్లకు 6,500 హెక్టార్ల సాగు
- మూడు రోజుల్లోనే రెట్టింపు స్థాయిలో పెరిగిన సాగు విస్తీర్ణం
- ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తున్న అన్నదాతలు
- ఉలవలు, పెసర్లు, పంటలు వేసేందుకు సన్నాహాలు
- వర్షాలతో కూరగాయల పంటలకు జీవం





‘సంక్షేమం’లో దూసుకుపోతున్న తెలంగాణ

- మానవ సంపద ఆరోగ్యంగా ఉండాలి
- లేకపోతే రాష్ట్రం సుభిక్షంగా ఉండదు
- పూడూరులో మొక్కలు నాటిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

20

మానవ సంపద ఆరోగ్యంగా ఉండాలి.. లేకపోతే రాష్ట్రం సుభిక్షంగా ఉండదు.. మానవ సంపద అత్యంత విలువైనదని దానిని కాపాడుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ వైపు సంక్షేమంతో పాటు మరోవైపు హరితహారంతో దూసుకుపోతున్నారు. హరితపరిరక్షణ కమిటీల ద్వారా మొక్కలను రక్షించుకునే విధంగా ముందుకు పోతున్నాం. మేడ్చల్ మండలం పూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అభిమన్యు పరిశ్రమలో శుక్రవారం డిప్యుటీ స్పీకర్ హరిత హారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

అభివృద్ధి పనులపై సమీక్షలు



- మండలాల వారీగా సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళికలు
- 17 నుంచి 19 వరకు నిర్వహణ
- డీపీవో సురేష్‌మోహన్

2

గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్



- 46 సిలిండర్లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- పోలీసుల అదుపులో నిందితుడు

3

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

అభివృద్ధి పనులపై సమీక్షలు

● మండలాల వారీగా సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళికలు

● 17 నుంచి 19 వరకు నిర్వహణ

● డీపీవో సురేష్‌మోహన్, మేడ్చల్ జిల్లా



కీసర రూరల్ : జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందిస్తోంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు సమన్వయపరిచేందుకు ప్రత్యేక అధికారులను నియమించింది. కొత్తగా ఏఏ పనులు చేపట్టాలన్న దానిపై సంబంధిత అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. జిల్లాలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై జిల్లా పంచాయతీశాఖ అధికారి వి.సురేష్‌మోహన్ 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రభుత్వం గొర్రెల పంపిణీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ద్వారా పలు ఉపాధి హామీ పథకాలు అమలు చేస్తున్నారు. ఈ పథకాలన్నీ సమగ్రంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా పథకాలపై క్షేత్రస్థాయిలో చర్చ జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయిలో సమీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జిల్లా కలెక్టర్ ఎం.వీ.రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి 19 వరకు అభివృద్ధిపై సమీక్షా సమావేశాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. ఈమేరకు సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఆగస్టు 17వ తేదీన శామీర్‌పేట, మేడ్చల్, 18న ఘట్‌కేసర్, కీసర, 19న కుత్బుల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ సమీక్షా సమావేశాల్లో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, స్వచ్ఛభారత్ మిషన్, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలు ప్రకటించుట, హరితహారం, డంపింగ్ యార్డు అభివృద్ధి పనులు, వైకుంఠధామం అభివృద్ధి పనులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని శామీర్‌పేట్ మండలంలోని కేశవరం, లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి గ్రామాల్లో పర్యటించి, గ్రామ సభలు నిర్వహించారు. మూడు గ్రామాలకు దాదాపు రూ.60 కోట్ల మేరకు అభివృద్ధి పనులకు హామీలు ఇచ్చారు. అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలపై ప్రతిపాదలు రూపొందించ నున్నాం. ఈ సమావేశాలకు హాజరయ్యే మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ హరిత అధికారులు, స్వచ్ఛతాగ్రాహీలు పూర్తి వివరాలతో హాజరుకావాలి. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నాం. మండల కేంద్రాల్లో నిర్వహించనున్న ఈ సమావేశాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు హాజరయ్యే విధంగా సూచించాం.

కళ్లుపోతున్నాయ్...

● పెరిగిన ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం

● కంటి చూపుపై తీవ్ర ప్రభావం

● యువతలో అధికమవుతున్న కంటి సమస్యలు



పెద్దేముల్ : ఆధునిక కాలంలో ఎలక్ట్రానిక్ పరికరాల రాకతో జీవనశైలి మారుతోంది. కంప్యూటర్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌ల రాకతో వీటిపై చిన్నారులు, యువత ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో ఎక్కువ మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. స్థూలకాయులుగా మారుతున్నారు. దృష్టి సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై ఎక్కువగా ఆధారపడే కొద్దీ అనారోగ్య సమస్యలు అంతే స్థాయిలో పెరుగుతున్నాయని పలు సర్వేలు తేల్చి చెబుతున్నాయి. పిల్లలు అడిగిందే తడవుగా స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను పెద్దలు కొనిస్తున్నారు. వారు వీటిని ఎలా వినియోగిస్తున్నారనే దానిపై నిఘా ఉంచడం లేదు. దీంతో రాత్రి పూట నిద్ర లేకుండా ఎక్కువ సమయం గడిపే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరల నుంచి వెలువడే నీలిరంగు కాంతినే కాకుండా అధికశక్తి గల కాంతిని కూడా విడుదల చేస్తుంటాయి. వీటితో కంటి చూపుకు తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ఈ పరికరాలకు సాధారణ కాంతి కంటే ఎక్కువ దూరం ప్రయాణించే గుణం ఉండటం, అధిక తరంగ శక్తి కలిగి ఉండడంతో కంటి లోపలి వరకు ఈకాంతి చేరుతోంది. సాధారణ పరికరాల కంటే ఈ పరికరాల నుంచి వెలువడే నీలిరంగు కాంతి ఎక్కువగా కంటిచూపుపై ప్రభావాన్ని చూపుతుంది. సహజంగా నలభై ఏళ్ల పైబడిన తర్వాత దృష్టిలోప సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం ఎక్కువయిన తర్వాత యువతలోనూ కంటి సమస్యలు అధికమైనట్లు తేటతెల్లమవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సెల్‌ఫోన్‌లను అధిక రేడియో ధార్మిక శక్తి విడుదల చేసే పరికరాలుగా 2011లోనే ప్రకటించింది.

స్మార్ట్ భారత్...

భారత్‌లోనూ స్మార్ట్‌ఫోన్లకు అంతకంతకు ఆదరణ పెరుగుతూనే ఉంది. ఈఏడాది మొదటి త్రైమాసికంలో భారత్‌లో స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు 70 శాతం పెరిగాయని కౌంటర్ పాయింట్ రీసెర్చ్‌సంస్థ వెల్లడించింది. అమెరికా తర్వాత స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు భారత్‌లోనే ఎక్కువ. భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ల మార్కెట్‌గా అవతరించింది. వచ్చే ఐదేళ్లలో భారత్‌లో ఒక బిలియన్‌కు పైగా స్మార్ట్‌ఫోన్లు అమ్ముడవుతాయని అంచనా.

ఇవి పాటించండి...

● తప్పనిసరిగా కంప్యూటర్స్, ల్యాప్‌ట్యాప్‌లపై పనిచేసే వారు నీలిరంగు కాంతి ప్రభావాన్ని తగ్గించే సామర్థ్యం ఉన్న ప్రత్యేక కళ్లద్దాలను వాడాలి.

● యాపిల్స్, ఐప్యాడ్‌లో కొత్తగా నైట్‌షిఫ్ట్ ఆప్షన్ ప్రవేశపెట్టారు. దీంతో కంటిపై ఒత్తిడి తగ్గుతుంది. ఇటీవల పలు యాప్స్‌లోనూ ఈమోడ్ ఉంటుంది. దీనిని ఆన్‌చేసుకోవడం మంచిది.

● 20 నిమిషాలు మించి ఏకధాటిగా ఎలక్ట్రానిక్ పరికరాలు చూడకూడదు.

● స్మార్ట్ ఫోన్లలో అక్షరాల పరిణామం పెంచుకుంటే మంచిది. కంటికి వీలైనంత దూరంగా ఫోన్‌ను పట్టుకొని చూడాలి.

● ల్యాప్‌ట్యాప్, ట్యాబ్‌లకు వీలైనంత వరకు బయట కీబోర్డు పెట్టుకోవడం మంచిది. దీంతో కంటికి దగ్గరగా చూడాల్సిన అవసరం తప్పుతుంది.

దృష్టి సమస్యలు ఇలా...

కంప్యూటర్ వినియోగించే వారిలో 50 శాతం. ల్యాప్‌టాప్ వాడకం దారుల్లో 59 శాతం, స్మార్ట్ ఫోన్ వినియోగదార్లలో 70 శాతం దృష్టి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

సమస్యలు తలెత్తుతాయి
కంటివైద్య నిపుణులు

కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లు, స్మార్ట్‌ఫోన్ల వాడకం మూలంగా పిల్లల్లో దృష్టి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అధిక వినియోగం వల్ల దృష్టి లోపంతో పాటు వేరే ఇతర సమస్యలకు దారి తీయవచ్చు. నీలిరంగు కాంతి ప్రభావాన్ని తగ్గించే సామర్థ్యం కలిగిన కళ్ల అద్దాలను వాడడం మంచిది.

ఇబ్బంది ఉన్నా కంప్యూటర్ అవసరమే ఎక్కువ



ప్రస్తుత కాలంలో కంప్యూటర్ వాడటం తప్పనిసరి అయింది. ఏ విషయాన్నైనా మాన్యువల్ వదిలి అన్ని కంప్యూటర్‌లో ఫీడ్ చేయడం వల్ల ప్రతిదాన్ని కంప్యూటర్‌లోనే పరిశీలించాల్సి వస్తోంది. కంప్యూటర్ అధిక వినియోగం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. ప్రస్తుతం కంప్యూటర్ లేకుండా ఏ పనులు చేసుకోలేము. ఇబ్బంది ఉన్నా కంప్యూటర్ వాడకం అత్యవసరం. నిత్య జీవితంలో మానవునికి స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు తప్పనిసరి అయ్యాయి.

-నరేందర్‌రెడ్డి,
ఇంజనీరింగ్ విద్యార్థి

క్యారెట్లు, పండ్లను అధికంగా తీసుకోవాలి



తరచూ కంప్యూటర్ వాడటం వల్ల కళ్లు డ్రై కావడం, ఎలర్జీ, ఇరిటేషన్ రావడం జరుగుతుంది. కళ్లు ఎర్రబడతాయి. తప్పనిసరిగా కంప్యూటర్లు వాడవలసి వస్తే గంట సమయంలో పదినిమిషాలు చొప్పున కళ్లను మూసుకుని కళ్లకు మసాజ్ చేసుకోవాలి. ప్రతిరోజు 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి. అత్యవసరం అనుకుంటే యాంటి గ్లేర్ కళ్లజోళ్లు ధరించి కంప్యూటర్ వాడాలి. ఏ-విటమిన్‌కు సంబంధించిన క్యారెట్లు, పండ్లను అధికంగా తీసుకోవాలి.

-భాగ్యశేఖర్‌గౌడ్, సూపరింటెండెంట్,
తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి

ఆధ్యాత్మికతతో అలరారుతున్న శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయం



షాద్‌నగర్‌టౌన్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయం ఆధ్యాత్మికతతో అలరారుతున్నది. ఈ ఆలయాన్ని 2000 సంవత్సరంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కట్టా నర్సింహులు స్వయంగా నిర్మించారు. 2003 జూలైలో శ్రీ చిన్నజీయర్‌స్వామి చేతుల మీదుగా ఈ ఆలయ ప్రారంభోత్సవం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఆలయంలో ప్రతి సంవత్సరం పలు పర్వదినాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా జూన్, జూలై మాసాల్లో ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా శ్రావణమాసంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఎంతో వైభవంగా ఆచరిస్తుండగా వందలాది మంది మహిళలు పాల్గొని తరిస్తున్నారు. అలాగే శ్రీరామనవమికి సీతారాముల కల్యాణం, ఉగాదికి పంచాంగ శ్రవణం కార్యక్రమాలను ఎంతో ఘనంగా చేపడతారు. పట్టణానికి చెందిన ఎంతోమంది భక్తులు ప్రతినిత్యం ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

ఉద్యోగపర్వం

పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలి

● టీయస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా



కేశంపేట: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి. సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయులకు ఫ్యామిలీ పింఛన్, డెత్ గ్రాట్యుటీని వెంటనే కల్పించాలి. వాటికి సంబంధించిన జీవోలను విడుదల చేయాలి. ఉద్యోగులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు భద్రత కల్పించకపోవడం శోచనీయం. కాంట్రిబ్యూషన్ పింఛన్ పథకాన్ని ఉద్యోగులపై బలవంతంగా అమలు చేయడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఉద్యోగస్తులు ఉద్యోగంలో ఉన్నప్పుడు మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డుపై పడుతున్నాయి. 1982లో సుప్రీంకోర్టు పింఛన్ పొందుట ఉద్యోగి హక్కు అని తీర్పు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని పాత పింఛన్‌ను అమలు చేయాలి.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కీసర రూరల్ : ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఉషరాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సెప్టెంబర్ 4లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. అదనపు సమాచారానికి తెలంగాణ ఓపెన్ స్కూల్‌.ఓఆర్‌జి, జిల్లా విద్యా శాఖాధికారి కార్యాయలంలో సంప్ర దించాలని సూచించారు. ఓపెన్‌స్కూల్ సొసైటీ ఎస్‌ఎస్‌సీ, ఇంట ర్మీడియట్ పరీక్షా ఫీజు చెల్లించని వారి కోసం తత్కాల్ పద్దతిలో ఈ నెల 21 వరకు మీసేవా కేంద్రాల్లో పరీక్షా ఫీజుకు అదనంగా ఎస్‌ఎస్‌సీకి రూ.500, ఇంటర్మీడియట్‌కు రూ.1000లతో చెల్లించి 22లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఘట్‌కేసర్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. సీఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్‌లోని నాగులమ్మ గుడి వద్ద నివాసం ఉండే సుధాగాని బాలరాజ్(65) ఈ నెల 7న ఏదులాబాద్ రోడ్డులో నడుచుకుంటు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాల్‌రాజ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'హరితహారాన్ని ఉద్యమంలా కొనసాగించాలి'



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్: హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొన సాగించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. బౌరంపేట్ గ్రామసర్పంచ్ కొమ్ము మంగమ్మ అధ్వర్యంలో బౌరంపేట్‌లో శుక్రవారం జరిగిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆర్కే ఎన్‌క్లేవ్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగంగా తెలంగాణను పచ్చదనంగా మార్చడానికి సీఎం నిరంతరం కృషి చేస్తున్నారని అందుకు మనమంతా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ జగ్గారెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగరాజుయాదవ్, టీఆర్‌ఎస్ యూత్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఎస్సీల వర్గీకరణపై జాప్యం'



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

ఉప్పల్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ చట్టబద్దత కల్పించకుండా జాప్యం చేస్తుందని నిరసిస్తూ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నిర్వహించిన విద్యాసంస్థల బంద్ సందర్భంగా బైక్ ర్యాలీ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్, కో-ఆర్డినేటర్ ముప్పూరి పురుషోత్తం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను మాదిగ విద్యార్థుల భవిష్యత్తుగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు మద్దతు తెలుపుతున్న బీజేపీ నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. 100రోజులలో వర్గీకరణ చేపడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 1000రోజులైన వర్గీకరణ దిశగా తీసుకున్న చర్యలు నామమాత్రమే అన్నారు. వర్గీకరణకు ముందు ముందు చర్యలు తీసుకోకపోతే భారీ మూల్యం చెల్లించకతప్పదన్నారు. ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము శేఖర్, సుధాకర్, మురళీకృష్ణ, పరుశురాం, రమేష్ పాల్గొన్నారు.

'ఆన్‌లైన్' అప్‌డేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

- 13 లోగా పూర్తి, 15న ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటన
- మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- 9 నుండి 15 వరకు ఓడీఎఫ్ స్వచ్ఛ వారోత్సవాలు
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎంవీ.రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ.రెడ్డి

కీసర రూరల్: స్వచ్ఛమేడ్చల్ ప్రకటించేందుకు ఆన్‌లైన్ అప్‌డేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎంవీ.రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వచ్ఛ భారత్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను బహిరంగ మల మూత్ర విసర్జన రహిత జిల్లాగా ప్రకటించేందుకు ఈనెల 13లోగా ఆన్‌లైన్ అప్‌డేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అప్‌డేషన్ ప్రక్రియ పూర్తయిన పక్షంలో ఈనెల 15న ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా స్వచ్ఛతాగ్రహిలను నియమించనున్నామని వెల్లడించారు. వీరికి తడి, పొడి చెత్తను వేరు చేసే విధానం, సోక్‌పిట్‌ల నిర్మాణం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 17న శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లో, 18న ఘట్‌కేసర్, కీసర, 19న కుత్బుల్లాపూర్‌లో శిక్షణ తరగతులు నిర్వహించి అవగామన కల్పిస్తున్నట్లు వివరించారు. స్వచ్ఛ భారత్-స్వచ్ఛ మేడ్చల్ నినిదాలతో బ్యానర్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ నెల 9 నుంచి 15 వరకు ఓడీఎఫ్ స్వచ్ఛ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీపీవో సురేష్‌మోహన్, ఎంపీడీవోలు, ఈఓపీఆర్‌డీలు, స్వచ్ఛభారత్ మిషన్ ప్రేరక్ మానస, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్

- 46 గ్యాస్ సిలిండర్లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- పోలీసుల అదుపులో నిందితుడు



పట్టుబడిన గ్యాస్ సిలిండర్లతో లనిందితుడు మోహన్‌లాల్

శామీర్‌పేట : గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా ఎల్‌పిజీ గ్యాస్ సిలిండర్లను రీఫిలింగ్ చేస్తుండగా ఎస్‌వోటీ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని రట్టు చేశారు. ఈ సంఘటన శుక్రవారం శామీర్‌పేట గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఈ సంఘటన వివరాలీలా ఉన్నాయి. సిరిసిల్లా ప్రాంతానికి చెందిన మోహన్‌లాల్ (59) అనే వ్యక్తి కుటుంభంతో ఎడాది క్రితం శామీర్‌పేట గ్రామానికి వలస వచ్చి మెయిన్ రోడ్డు వద్ద గ్యాస్ పొయ్యిలు, స్టౌవ్‌లు, కిచెన్, తదితర సామన్లు వ్యాపార షాపును స్వయం ఉపాది కింద పెట్టుకుని నడుపుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. కాగ దాదాపు ఎనిమిది నెలల క్రితం మోహన్‌లాల్ శామీర్‌పేట గ్రామంలోని రెడ్డి కాలనీలో ఓ ఇల్లును అద్దెకు తీసుకుని ఎల్‌పిజీ వంట సిలిండర్లను గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా పెద్ద సిలిండర్ల నుంచి గ్యాస్‌ను చిన్న సిలిండర్లలో రీఫిల్ చేస్తు దందా చేస్తున్నాడు. ఈ అక్రమ తంతు పై కొందరు సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులకు విశ్వసనీయ సమాచారమిచ్చారు. దీంతో శుక్రవారం ఉదయం దాదాపు 10 గంటల సమయంలో మోహన్‌లాల్ అక్రమంగా ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లను రిఫిల్లింగ్ చేస్తుండగా ఎస్‌వోటీ పోలీసులు వల పన్ని దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసులు నిందితుడు మోహన్‌లాల్ వద్ద నుంచి 40 చిన్న గ్యాస్ సిలిండర్లు, 6 పెద్ద గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన కేసును ఎస్‌వోటీ పోలీసులు విచారణ జరిపి శామీర్‌పేట పోలీసులకు అప్పగించారు. ఈ కేసును శామీర్ పేట ఎస్ఐ అబ్దుల్ రజాక్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'



గొర్రెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

మేడ్చల్: సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌడవెల్లి సర్పంచ్ మాధవిరాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య, వార్డు సభ్యులు విష్ణు, మాజీ సర్పంచ్ యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు. 20 యూనిట్లకు 420 గొర్రెలను అందజేశారు.

డ్రగ్స్ నివారణకు యువత నడుంబిగించాలి

- రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అకున్‌సభర్వాల్



సమావేశంలో మాట్లాడుతున్న అకున్ సభర్వాల్

ఉప్పల్: తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు యువత ముందుండి పోరాడాలని రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అకున్‌సభర్వాల్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఇంగ్లీష్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో "మార్చింగ్ టువర్డ్స్ ఎ డ్రగ్ ఫ్రీ నేషన్ రోల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్" అనే అంశం పై ఇఫ్లూ వీసీ ప్రొఫెసర్ సురేష్‌కుమార్ అధ్యక్షత న జరిగిన సమావేశానికి అకున్ సభర్వాల్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం లభించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటివరకు డ్రగ్స్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 11 కేసులు నమోదు అయ్యాయని 22 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఎవరైన స్నేహితులు డ్రగ్స్ వాడమని ఒత్తిడి చేస్తే లొంగకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో సిగరేట్, ఆల్కహాల్ నిషేదిత జాబితాలో లేవని, డ్రగ్స్ మాత్రమే నిషేదించారని తెలిపారు. డ్రగ్స్ వాడుతున్న వారిలో అత్యధికులు విద్యావంతులే ఉన్నా రని వారి జీవితాలు దుర్భరం కాకుండా తమ శాఖ తగిన చర్యలు తీసుకుంటోందని వివరించారు. డ్రగ్స్‌పై విద్యార్థుల్లో మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యం తోనే పలు విద్యాసంస్థలలో సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అవగాహన సదస్సులు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా నిర్వహించాలని ఆయన కోరారు. స్నేహితులను చూసి అలవాటు చేసుకుంటున్నవారు కఠినంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

'యాంటి డ్రగ్స్ నివారణకు చర్యలు'



యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఓయూ వీసీ రాంచంద్రం

ఉప్పల్: ఉస్మానియా యూనివర్సిటీలో ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రాంచంద్రం హెచ్చరించారు. ఓయూ స్టూడెంట్ ఎఫైర్ డీన్ ఆధ్వర్యంలో ప్రచురించిన ర్యాగింగ్ వ్యతిరేక పోస్టర్‌ను వీసీతో పాటు రిజిస్ట్రార్ గోపాల్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాంచంద్రం మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోధానికి వర్సిటీ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌన్సెల్లింగ్ క్యాంపస్‌తో పాటు అనుబంద కళాశాలలో కుడా ప్రత్యేకంగా చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులకు అవగాహన తరగతులతో పాటు కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ స్టూడెంట్ ఎఫైర్ డీన్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-33, పచ్చిమిర్చి-43, కాకరకాయ- 28, బీరకాయ-23, క్యాబేజి-11, బీన్స్-43, క్యారెట్-48, కాలిఫ్లవర్-23, దొండకాయ-23, చిక్కుడు-53, గోకరకాయ-33, బీట్‌రూట్-23, కాప్సికం-38, ఆలుగడ్డ-13, కీరా-15, దోసకాయ-19, సొరకాయ-15, పొట్లకాయ-18, కందగడ్డ-23 ఉల్లిపొరక-9, ఉల్లిగడ్డలు13, అరటి-9, చామగడ్డ-26, ముల్లంగి-9.



మరుగున పడిన మురుగు ప్రాజెక్ట్

- మురుగుమయంగా అల్వాల్
- పట్టించుకోని అధికారులు

అల్వాల్ : అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి దిగువ ప్రాంతాలకు వస్తున్న మురుగు నీరు రోజు రోజుకూ సమస్యాత్మకంగా పరిణమిస్తుంది. మురుగును నేరుగా నగరంలోని మూసి నదిలోకి తరలించే ప్రాజెక్ట్ మరుగున పడి పోవడంతో దాని కోసం ఆలోచించే ప్రజా ప్రతినిధులు, అధికారులు కరువయ్యారు. జీహెచ్ఎంసీ వీలినానికి ముందు మున్సిపాలిటీగా హయంలో మురుగు తరలింపు ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. 2005లో రూ. 50 లక్షలలతో వ్యయంతో అప్పటి హుడా మొదటి దశ పనులను సైతం ప్రారంభించింది. ఆ తరువాత పనులు ఆగి పోయాయి. అప్పటి నుంచి వివిధ ప్రాంతాల మురుగు నీరు లోతట్టు ప్రాంతాలకు, చెరువులోకి మళ్లించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ మురుగు నీరు కారణంగా కాలనీలు, బస్తీలలోని భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురుతున్నారు. భూగర్భ జలాలలు రోజు రోజుకు రంగు, వాసన మారడమే కాకుండా బట్టలు ఉతకడానికి సైతం పని రాకుండా పోతున్నాయి. నీరు ఉప్పు మాదిగా గాఢమైన వాసనను వెదజల్లుతున్నాయి. అల్వాల్‌లోని ప్రధాన చెరువులైన చిన్నరాయిని చెరువు, కొత్త చెరువులను ఈ మురుగు నీరు విష పూరితం చేస్తున్నాయి. కొత్త చెరువు అనుకుని ఉన్న ప్రాంతాలైన జోషినగర్, దినకర్‌నగర్ శివానగర్, మధురానగర్ తదితర ప్రాంతాలలో జల కాలుష్యం తీవ్రత ఎక్కువగా ఉంది.


మచ్చబొల్లారం లోతట్టు ప్రాంతాలలో నిలువ ఉన్న మురుగు

● ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం...

ఇలాంటి సమస్యలను తీవ్రంగా పరిగణించాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు, ఎగువ ప్రాంతాలైన మచ్చబొల్లారం, తుర్కపల్లి, టెంపుల్ అల్వాల్ ,గోల్నాక అల్వాల్ తదితర ప్రాంతాలలో భారీ ఎత్తున బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి.

మున్ముందు ఆయా ప్రాంతాల మురుగు మొత్తం ఇక్కడి ప్రదాన చెరువులోకి చేరి నీరును మరింత కాలుష్యం చేసే అవకాశముంది. వెంటనే ప్రజా ప్రతినిధులు ,అధికారులు మురుగునీరును తరలించే ప్రక్రియను చేయాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు సురక్షితమైన నీరు దొరకడమే గగనతరమయ్యే పరిస్థితి ఉంది. ఒకవైపు పరిశ్రమల నుంచి వెలువడె వ్యర్థాలను సైతం చెరువులు,కుంటలోకి వదులుతుండడంతో భూగర్భ జలాలు చాలా వరకు కాలుష్యం బారిన పడ్డాయి. మురుగు నీరు సైతం నేరుగా వచ్చి చెరువులలో కలుస్తుండడంతో చెరువులు పూర్తిగా కాలుష్యం బారిన పడి భూగర్భ జలాలు తీవ్ర ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పుడే భూగర్భ జలాలు ఇంత కాలుష్య బారిన పడితే భవిష్యతరాల పరిస్థితి ఏమిటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మురుగు నీరు నేరుగా మూసీలోకి కలిపే విధంగా ప్రక్కా ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరముంది.

'వినాయకచవితి ఏర్పాట్లు పూర్తి చేయాలి'



వినతి పత్రం ఇస్తున్న ఉత్సవ సమితి నాయకులు

మల్కాజిగిరి : రానున్న వినాయక చవితికి మల్కాజిగిరిలో పండుగ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని కోరుతూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మల్కాజిగిరి కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్ ఆద్వర్యంలోని ప్రతినిధి బృందం శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ వేణుగోపాల్‌ను కలిసి చర్చించారు. ముఖ్యంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో వినాయక చవితి అటు తర్వాత నిమజ్జనానికి సంబంధించి పలు అంశాలను ప్రతినిధులు చర్చించారు. సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులతో సహ కాల నీల్లో పూర్తిగా పాడైపోయిన రోడ్ల మరమ్మతులు, పండుగ పదకొండు రోజుల పాటు ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు, మండపాల వద్ద విద్యుత్ బల్బుల ఏర్పాటు, కాషాయ జెండాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విదంగా ఏళ్ల తరబడిగా మేము విజ్ఞప్తులు చేస్తున్నా వినాయక నిమజ్జనం కొలను పూడిక తీతమాత్రం చేపట్టడం లేదని అన్నారు. పూడిక తీసి కొలను లోతును పెంచి అందులో మంచి వాటర్‌ను నింపాలని ఇందుకు గాను ఇప్పటికే మంజూరు అయిన బోరు పనులు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మల్కాజిగిరి కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్, ఆర్‌కే శ్రీనివాస్, వి. రాంబాబు, దాసన్‌జీ, వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, రాందాస్ ధన్‌రాజ్, బీకే శ్రీనివాస్, ఉడుత నవీన్, పంజాల సదానంద్ గౌడ్ , వి. శ్రావణ్‌కుమార్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పేరెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ


నియామకపు పత్రాన్ని అందుకుంటున్న లక్ష్మి

మల్కాజిగిరి : తెలంగాణ రాష్ట్రం పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మల్కాజిగిరి వసంతపురి కాలనీకి చెందిన కొడపాక లక్ష్మీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొత్కూరు యాదయ్య లక్ష్మిని సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మనబడే-- మన గుడి అనే నినాదంతో పనిచేయాలని, అసోసియేషన్ నియమ నిబంధనలకు లోబడే పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. తనకిచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని లక్ష్మి తెలిపారు.


ఘనంగా బోనాలు

మౌలాలి డివిజన్‌లోని జ్యోతిగార్డెన్‌లో అడ్వకెట్ రవికాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల ఉత్సవాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, కార్పోరేటర్‌లు జగదీష్‌గౌడ్, కటికనేని శ్రీదేవి, జితేంద్రనాథ్, గోల్లూరి అంజయ్య, నాయకులు పరుశురాంరెడ్డి, మురుగేష్, ఎస్‌ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **- మౌలాలి**

మానవీయ గోడను ఆదరించండి: ఎమ్మెల్సీ



కానజీగూడలో ఏర్పాటు చేసిన మానవీయగోడ

వెంకటాపురం :పేదలకు మానవీయగోడ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీన్ని ఆదరించాలని ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని 135 వార్డు పరిలోని కానాజీగుడలో జీహెచ్ఎంసీ ఏర్పాటుచేసిన మానవీయ గోడను ప్రారంభించారు. అనంతరం వార్డు కార్పొరేటర్ సబితకిషోర్ మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని చాల ప్రాంతలలో వీటిని ఏర్పాటుచేయడం శుభ పరిణామమని అన్నారు. ఇంట్లో పనికిరాకుండా ఉన్న ఎన్నో వస్తువులు, బట్టలు, చెప్పులు, పుస్తకాలు ఇలా ఏలాంటి వస్తువులు ఉన్న మానవీయగోడ వద్ద వదిలి వెళ్లాలని కాలనీవాసులకు పిలుపునిచ్చారు. దీనిపై ముందుగా అవగాహన కల్పించాలని అన్నారు. రోజుకు వందాలది మంది నిరుపేదలు 5రూపాయల భోజనం కోసం ఇక్కడకు వస్తుండటం వలనే అన్నపూర్ణ పథకం పక్కనే ఈగోడను ఏర్పాటు చేశామని తెలిపారు. మున్సిపల్ డిప్యూటి కమిషనర్ నళిని, ఇంజనీరింగ్ అధికారులు, వార్డుమెంబర్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'చెత్తపారబోస్తే జరిమానా తప్పదు'

బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై చేత్త వేసేవారికి జరిమాన విధిస్తామని శానిటరి ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి పేర్కోన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చెంగిచర్లలో ద్వీచక్రవాహనంపై చేత్తను తీసుకువచ్చి రోడ్లపై డంపింగ్ చేస్తున్న వారిని గమనించిన అధికారులు సదరు వ్యక్తికి రూ1500 ల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలీటిని స్వఛ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దెందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు కుడా స్వఛ్ఛ మున్సిపాలిటీకి సహకరించాలన్నారు. మున్పిఆలిటీలో ఎవ్వరైన చేత్తను రెడ్లపై వేస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి'


కాలనీల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్

అల్వాల్ : ప్రజా సమస్యల పరిపస్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని డివిజన్ పరిధిలో నెలకోన్న సమస్యలను దశల పరిష్కారించడానికి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నమని మచ్చ బోల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ, జోన్నబండలో కార్యకర్తలతో కలసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లైన్‌లను ఏర్పాటు చేయాలని, త్రాగునీటీ పైపులైన్‌లను ఏర్పాటు చేయాలని, ఆధ్వాన్నంగా మారిన రోడ్లకు మరమత్తు చేయాలని కోరారు. వేంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేష్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ పాల్గోన్నారు.



మల్కాజిగిరి రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు సహకరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, మహావీర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, యాదగిరి, మధుసూదన్ ఉన్నారు. **- గౌతంనగర్**

భూముల రీసర్వేకు నేడే శ్రీకారం

పైలెట్ ప్రాజెక్టుగా రంగారెడ్డిజిల్లా ఎంపిక ● 87 ఏళ్ల తరువాత జరుగుతున్న భూముల సమగ్ర సర్వే

ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ, చింతపల్లిలో ప్రారంభం

● ఆధునాతన పరికరాలతో కచ్చితంగా భూకొలతలు ● నాలుగు రోజుల్లో ఈ రెండు గ్రామాల్లో సర్వే పూర్తి

● రైతులంతా అందుబాటులో ఉండాలని అధికారుల ఆదేశం ● కమిటీలో కలెక్టర్, జేసీలకు చోటు



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : 87 ఏళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా భూముల రీసర్వే ప్రారంభం కానుంది. ఇందుకోసం పైలెట్ ప్రాజెక్టుగా ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ, చింతపల్లి గ్రామాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ రెండు గ్రామాల్లో సమగ్ర భూసర్వే కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టనుంది. కేవలం నాలుగు రోజుల్లో ఈ రెండు గ్రామాల్లో అన్ని భూములను రీసర్వే చేసి మ్యాపులు తయారు చేసి రికార్డుల్లో నమోదు చేస్తారు. దీని ఫలితాల ఆధారంగా తరువాత రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే పక్రియ చేపడతారు. తెలంగాణలో 1930 తరువాత భూముల సర్వేలు జరగలేదు. కాలక్రమేణ భూముల వినియోగంలో మార్పులు జరగడంతో భూములు వివాదాలు పెరుగుతూ వస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజుల్లో జరిగిన భూముల సర్వే వల్ల కొన్నిచోట్ల పొరపాట్లు జరిగాయి. దశాబ్దాలుగా భూముల రీసర్వే జరగకపోవడంతో భూముల కొలతల్లో తేడాలు అలానే కొనసాగుతూ వివాదాలు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని ఆసరా చేసుకుని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి వివాదాలను మరింత జఠిలం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్ని రకాల రెవెన్యూ రికార్డులను నవీకరణ చేయాలని నిర్ణయించింది. భూముల సమగ్ర సర్వేతో పాటు రెవెన్యూ రికార్డుల్లో సవరణలు చేయాలని నిర్ణయించింది. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పక్కాగా రికార్డులు రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. భూముల రీసర్వేకు కేంద్రం నుంచి కూడా సానుకూలత రావడంతో ప్రభుత్వం ఈ పక్రియకు శ్రీకారంచుట్టింది. రెవెన్యూ సిబ్బందితో పాటు ప్రైవేటు ఏజెన్సీ ఈ సర్వేలోపాల్గొంటుంది. ఆర్ఎస్ఐ అనే ప్రైవేటు ఏజెన్సీకి ఈ పని అప్పగించారు. డీజీపీఎస్ అనే ఆధునిక సర్వే యంత్రాలతో ఈ సర్వే చేపడుతున్నారు. మొదట గ్రామంలో ఉన్న భూమి ఎంత? సర్వేనంబర్లు వారీగా రికార్డుల్లో నమోదు అయిన భూమి ఎంత? క్షేత్రస్థాయిలో ఏమైనా తేడాలు ఉన్నాయా? అనేది చూస్తారు. ఆధునాతన పరికరాలతో భూముల రీసర్వే చేస్తారు. ఈ కొలతల ఆధారంగా రెవెన్యూ రికార్డులు రూపొందిస్తారు. మొదట మ్యాపులు గ్రామాలు, సర్వేల వారీగా మ్యాపులు తయారు చేస్తారు. ఈ సర్వే సమయంలో వచ్చిన ఇబ్బందులు, ఇతరాత్ర సమస్యలను పరిశీలించి పూర్తిస్థాయిలో రాష్ట్ర వ్యాప్త సర్వేకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తుంది. ఈ సర్వేలో పాల్గొన్న రైతులకే పంటపెట్టుబడి పథకం కింద లబ్ధిచేకూరుస్తామని అధికారులు చెబుతున్నారు. . పంటపెట్టుబడి పథకం కింద ప్రభుత్వం ఏటా రైతులకు ఉచితంగా రూ. 8వేలు అందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద లబ్ధిపొందాలంటే సర్వేలో రైతులంతా పాల్గోవాలని సూచిస్తున్నారు.

కలెక్టర్, జేసీకి కీలక బాధ్యతలు

భూముల సమగ్ర సర్వే కోసం ప్రభుత్వం కమిటీ వేసింది. రెవెన్యూ వ్యవహారాల్లో అపార అనుభవం ఉన్న జిల్లా కలెక్టర్ రఘనందన్‌రావు, జేసీ సుందర్ అబ్నార్‌లకు కీలక బాధ్యతలు అప్పగించింది. కమిటీకి కలెక్టర్ రఘనందన్‌రావు అధ్యక్షతన వేసిన కమిటీలో ఖమ్మం, సిద్దిపేట కలెక్టర్లు సభ్యులుగా ఉన్నారు. అలాగే భూముల రీసర్వేకు మార్గదర్శకాల రూపకల్పన బాధ్యతలు జేసీ సుందర్ అబ్నార్‌కు అప్పగించారు. ఇందువల్లే భూముల రీసర్వే పైలెట్ ప్రాజెక్టు చేపట్టేందుకు జిల్లాను ఎంపిక చేశారు.

గ్రామానికి 20 మంది సిబ్బంది

ప్రస్తుతానికి భూముల రీసర్వేకు ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ, చింతపల్లిగూడ గ్రామాలను ఎంపిక చేసింది. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఈ గ్రామాల్లో కేవలం నాలుగు రోజుల్లోనే భూముల సర్వే పూర్తి చేస్తారు. ఈ సర్వేలో ప్రభుత్వ రెవెన్యూ అధికారులతో పాటు ప్రైవేటు ఏజెన్సీకి సంబంధించిన సిబ్బంది పాలుపంచుకుంటున్నారు. ప్రతి గ్రామానికి రెండు సర్వే బృందాలను పంపుతున్నారు. ఇందులో రెవెన్యూ సిబ్బంది ఒక టీమ్ కాగా ప్రైవేటు ఏజెన్సీకి సంబంధించి మరో టీమ్ ఉంటుంది. రెవెన్యూ టీమ్‌లో ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఒక డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో, సర్వేయర్ ఉంటారు. ప్రైవేటు ఏజెన్సీ నుంచి కూడా మరికొందరు సర్వేయర్లు ఈ సర్వేలో పాల్గొంటారు. ఇలా ఒక్కో గ్రామంలో సుమారు 20 మంది సిబ్బంది సర్వేలో పాలుపంచుకుంటారని అధికారులు తెలిపారు.

ఎక్కడ ఉన్నా సర్వేకు రావాలి: జేసీ

ఈ రెండు గ్రామాల్లో ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు భూముల రీసర్వే నిర్వహిస్తున్నందున ఇక్కడ భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా సర్వేకు హాజరుకావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్ ఆదేశించారు. ఈ గ్రామాలకు చెందిన రైతులు హైదరాబాద్‌లో ఉన్నా, ఇంకా ఎక్కడ ఉన్నా కూడా తప్పనిసరిగా తమ భూరికార్డులతో సర్వేకు హాజరై తమ భూమి హద్దులు చూపించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సర్వే సమయంలో ఉండి తమ భూములరీసర్వే చేయించుకున్న వారికి భవిష్యత్తులో ఎలాంటి రెవెన్యూ ఇబ్బందులు ఉండవని చెప్పారు. ప్రజల సౌకర్యార్థమే ఈ సర్వేను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

కేసీఆర్‌ది అరాచక పాలన

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేష్



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న బాలమల్లేష్

ఇబ్రహీంపట్నం: తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తూ, అరాచక పాలన కొనసాగిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు ఎన్.బాలమల్లేష్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ వరకు ఉచితవిద్య, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ వస్తే ధర్నాలు ఉండవని చెప్పి ప్రజలు, ప్రజాసంఘాలు నిరసన తెలపడానికి కూడా అవకాశం లేకుండా ఏకంగా ధర్నా చౌక్‌ను రద్దు చేయడం ఎంతటి దుర్మార్గపు పాలనో అర్థమవుతుందన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ 21న ధర్నా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాలో అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. నేరెళ్ల సంఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు పది లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులపై సీఎం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని ఆయన అన్నారు. కమ్యూనిస్టుల పోరాలు ఎన్నికల కోసం కాదనేది గుర్తెరగాలని అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కావలి నర్సింహ మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏర్పాటవుతున్న పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు, రాష్ట్ర సమితి సభ్యుడు రవీంద్రాచారి, మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆకు చంద్రకళ, జిల్లా అధ్యక్షురాలు పి.నీలమ్మ, పి.జంగయ్య, శివరాల లక్ష్మయ్య, విజయ్‌కుమార్, నర్ల శ్రీశైలం తదితరులున్నారు.

బూర్గులను సందర్శించిన.. పలు దేశాల ప్రతినిధులు



గ్రామాన్ని సందర్శిస్తున్న విదేశీ బృందం


షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల, కాసిరెడ్డిగూడ గ్రామాలను మారిషస్, శ్రీలంక, జోర్డాన్, ఇరాక్, బంగ్లాదేశ్, వెనిజులా, ఈజిప్టు, కెన్యా దేశాల ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. విదేశీ మంత్రిత్వశాఖ, హైదరాబాద్ రాజేంద్రనగర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి హాజరైన 9 దేశాల ప్రతినిధులు గ్రామ సందర్శనలో భాగంగా బూర్గుల గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. కాసిరెడ్డిగూడలోని మినరల్‌వాటర్ ట్యాంకును పరిశీలించి మహిళా సంఘాల పనితీరు, పరిసరాల పరిశుభ్రత గురించి తెలుసుకున్నారు. ఎన్ఐఆర్డీ ప్రొఫెసర్లు డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ శివరాం, రూపేష్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు వచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమన, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి శంకర్, పంచాయతీ కార్యదర్శి గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం

(ఆంధ్రజ్యోతి,రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : సెప్టెంబర్ అయిదో తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక పక్రియచేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, తెలంగాణ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కొరరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొంది. దరఖాస్తుఫారములు సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి పొందవచ్చని సూచించింది. ఉపాధ్యాయులు తమ ప్రతిపాదనలను సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు (ఉన్నత పాఠశాల) ధృవీకరణతో ఈనెల 20వ తేదీలోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని సూచించింది.

శిథిలదశలో ఫిరంగి కాలువ

షాబాద్ : తెలంగాణ ప్రభుత్వంలోనైనా ఫిరంగి కాలువ మరమ్మతులకు మోక్షం కలిగేనా... రైతుల ఆశలు చిగురించేనా... షాబాద్ మండలం చందన్‌వెళ్లిలోని ఈసీ వాగుపై క్రీస్తుశకం 1872వ సంవత్సరంలో నిర్మించిన చిన్నకత్వ నుంచి ఒక రూపాన్ని సంతరించుకునే ఫిరంగి కాలువ ఇబ్రహీం పట్నంలోని పెద్ద చెరువును 135 ఏళ్ల పాటు నింపుతూ వచ్చింది. కత్వకు ఉన్న కేవలం రెండంటే రెండు తూముల నుంచి నిరంతరం పారే నీటితో 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద చెరువు నిండేది. అదే సమయంలో వందకు పైగా గ్రామాల పరిధిలోని భూగర్భ జలాల స్థాయి నిలకడగా ఉండేవి.. అధికారుల పర్యవేక్షణలేమి, పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఫిరంగి కాలువను 26కిలోమీటర్ల పొడవున పలువురు ఆక్రమించేశారు. ఫలితంగా 2006వ సంవత్సరం నుంచి ఇబ్రహీంపట్నం పెద్దచెరువు నిండటం లేదు. చందన్‌వెళ్లిలోనూ కత్వ నిర్వహణను గాలికి వదిలేశారు. ఈసీనది పైభాగంలో ఇసుక తవ్వకాలతో నీరు కత్వలోకి రావడంలేదు. ఎంతో పటిష్టమైన కట్టడం క్రమంగా శిథిలమవుతోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొనడంతోపాటు ప్రజలు చైతన్యమైతే తప్ప ఫిరంగి కాలువకు మళ్లీ పూర్వరూపం వచ్చేలా లేదు.



కత్వ నుంచి నీటి మళ్లింపు జరిగే ప్రాంతం

ఫిరంగి కత్వకు పూర్వవైభవం తీసుకురావాలి



ఫిరంగి కత్వకు పూర్వవైభవం తీసుకురావాలి. తెలంగాణ ప్రభుత్వంలోనైనా ఈ కత్వకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నాం. మిషన్‌కాకతీయ పథకం ద్వారా కత్వాకు మరమ్మతులు చేసి పూర్వవైభవం తీసుకువస్తే మళ్లీ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును నింపవచ్చు.

- కోలన్ సుధాకర్‌రెడ్డి, చందన్‌వెళ్లి

ఆంధ్రజ్యోతి
మేడ్చల్
6
మేడ్చల్, శనివారం 12 ఆగస్టు 2017
మేడ్చల్ । మేడ్చల్ రూరల్ । శామీర్‌పేట్ । కొంపల్లి । దుండిగల్ । బాచుపల్లి

సమస్యల పరిష్కారానికి కృషి :సర్పంచ్ మంజుల

శామీర్‌పేట రూరల్ : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేశవరం గ్రామ సర్పంచ్ మంజుల అన్నారు. శుక్రవారం కేశవరంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదకరంగా వున్న విద్యుత్ స్తంభాలను తీసి కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మైనారిటీల శ్మశానవాటికకు ప్రహరీగోడను నిర్మిస్తామని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కింద తాగునీళ్లు, వీధిదీపాలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్గుణరెడ్డి, వార్డు సభ్యులు రమాసంజీవ్‌గౌడ్, భూమేష్‌గౌడ్, పెరుగు శ్రీనివాస్, పీర్ల శ్రీనివాస్, కార్యదర్శి నవీన్‌గౌడ్, వీఆర్వో రవి, ఏఎన్ఎం రజినీకుమారి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సబిత, ఆశ కార్యకర్తలు ఉమారాణి, వీవోఏ మంగ, నాయకులు రవి, మహేష్, రమేష్, సంపత్, రాములు, క్రిష్ణ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

‘ఉద్దెమర్రి’లో సమస్యలు తాండవం

- బురదమయంగా కాలనీ ప్రధాన రోడ్డు
- విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు కరువు
- రాని మిషన్ భగీరథ నీళ్లు
- ఇబ్బందుల్లో కాలనీ వాసులు
- పట్టించుకోని అధికారులు

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం ఉద్దెమర్రి గ్రామంలో సమస్యలు తాండవిస్తున్నాయి. అంబేద్కర్ కాలనీ ప్రధాన రోడ్డు బురదమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో కొన్ని ఏళ్లుగా సీసీ రోడ్డు లేక చిన్నపాటి వర్షానికి నీళ్ల చేరి కుంటలా మారుతోంది. ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే నానా అవస్థలు పడాల్సి వస్తోందని కాలనీవాసులు అంటున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు, పంచాయతీ పాలకవర్గానికి తెలిపినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. అంతేగాక కాలనీలో విద్యుత్ స్తంబాలు లేవు. కాగా ప్రజలు సొంతంగా విద్యుత్ స్తంబాలు కొనుగోలు చేసినా పాతడానికి అధికారులు ముందుకు రావడం లేదనీ, దీంతో విద్యుత్ దీపాలు లేక చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు మండి పడుతున్నారు. ఇదిలా ఉండగా కాలనీ ప్రజలు సొంతంగా డబ్బులు వేసుకుని డ్రైనేజీ నిర్మించుకున్నామనీ, ఇంతవరకు డ్రైనేజీ బిల్లులు పంచాయతీ చెల్లించలేదని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి తాగునీరు అందించే ఉద్దేశంతో గ్రామంలో మిషన్ భగీరథ పైపులైనులు వేస్తున్నారు. కానీ కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్లు వేయలేదు. దీంతో కొంత మంది ఇళ్ల తాగునీరు రావాడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. కాలనీకి కనీస వసతలు కల్పించాలని అధికారులకు, ప్రజాప్రతినిదులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే మండల, జిల్లా కలెక్టరెట్ కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.



బురదమయంగా అంబేద్కర్ ప్రధాన రోడ్డు

రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం...

వట్టెల బిక్షపతి, ఉద్దెమర్రి గ్రామం



అంబేద్కర్ కాలనీ ప్రధాన రోడ్డు బురదమయంగా మారింది. ఈ రోడ్డుపై నడవలేక ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలో నీళ్ల నిలిచి కుంటలా మారుతుంది. అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. సీసీ రోడ్డు నిర్మించాలని వేడుకున్నా కనికరించడం లేదు. ఎన్ని రోజులు మేము కష్టాలు పడాలి. మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సీసీ రోడ్డు వేయాలని కోరుతున్నాం.

మిషన్ భగీరథ పైపులైనులు వేయలేదు

సాగర్, ఉద్దెమర్రి గ్రామం



ఇంటింటికి తాగునీరు అందించేందుకు వేస్తున్న పైపులైన్లు మా కాలనీలో వేయడం లేదు. మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదు. కాలనీలో విద్యుత్ స్తంబాలు లేవు. దీంతో వీధిదీపాలు లేక చీకట్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైనేజీలు పూర్తి స్థాయిలో లేవు. ఇప్పటికైనా అధికారులు కనీస వసతులు కల్పించాలని కోరుతున్నాము.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లక్ష్మారెడ్డి

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

శామీర్‌పేట రూరల్ : రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ గొప్ప మహనీయుడని మూడుచింతలపల్లి సర్పంచ్ భర్త పద్మాలక్ష్మారెడ్డి కొనియాడారు. శుక్రవారం మూడుచింతలపల్లిలోని ప్రధాన చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సీఎం కేసీఆర్ మారుమూల గ్రామాలను గుర్తించి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కామిడి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ మురళీగౌడ్, ఉషగౌడ్, లక్ష్మణ్, రవీందర్, సత్తయ్య, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు

మేడ్చల్ రూరల్ : శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు కృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్నారు. అత్వెల్లి పరిధిలోని విజ్ఞాన్ గ్లోబల్ జెన్ పాఠశాల, మేడ్చల్ పట్టణం కిష్టాపూర్ రోడ్డులో గల న్యూలిటిల్‌లిల్లీ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినిలు గోపికల వేషంలో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతలను అలరించాయి. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. న్యూలిటిల్ లిల్లీ పాఠశాలలో కరస్పాండెంట్ మంజులాప్రకాశ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.

రావల్‌కోల్‌తండాలో తీజ్ పండుగ

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ మండలం రావల్‌కోల్ తండాలు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండాకు చెందిన గిరిజన మహిళల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. సర్పంచ్ ప్రమీలారెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యుడు కిషన్‌నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. వార్డు సభ్యులు లావుడ్యా కమల, గ్రామస్థులు బానోతు నాయక్, మాలోతు లచ్చుమ్మ, లావుడ్యా రాజు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న సర్పంచ్ ప్రమీలారెడ్డి



కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, విద్యార్థులు

చెట్లను నాటి కాలుష్యాన్ని పారదోలండి

ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్

శామీర్‌పేట రూరల్: చెట్లను నాటి కాలుష్యాన్ని పారదోలాలని శామీర్‌పేట ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలం కేశవరం గ్రామంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి జూనియర్ కళాశాలలో హరితహారంలో భాగంగా విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొనాలన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కళాశాల చైర్మన్ కామిడి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో అందించడానికి కళాశాలను కీర్తిశేషులు వీరారెడ్డి ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఉపసర్పంచ్ సద్గుణారెడ్డి, ఎంపీటీసీ వీరప్ప, శామీర్‌పేట వ్యవసాయ సహకార సంఘం మార్కెటింగ్ చైర్మన్ పెంటారెడ్డి, కళాశాల ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శి కోవూరి రాజయ్య, కోశాధికారి చందా నాగభూషణం, కళాశాల మాజీ చైర్మన్ రాంరెడ్డి, మాజీ కార్యదర్శి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు సంజీవ్‌గౌడ్, భూమేష్, నాయకులు మధుకర్‌రెడ్డి, రవి, మహేష్ కళాశాల ప్రిన్సిపాల్ నందగిరి ఉపేందర్‌రావు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నీతికథల పోటీలు

శామీర్‌పేట : విద్యార్థులు నిజాయితీగా ఎదగడానికి నీతి కథలు ఎంతగానో దోహదపడతాయని హెచ్ఎం గుజ్జుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాల్లో మిషన్ ఎథికల్ ఇండియా మోరల్ స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్ (ఎంఎస్‌టీసీ) ఆధ్వర్యంలో స్పాన్సర్, ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల శ్రీనివాస్ విద్యార్థులకు నీతి కథల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 6 నుంచి 10వ తరగతులకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొని పలు కథలను అర్థమయ్యేలా చెప్పారు. పోటీలో ప్రథమ స్థానం పదో తరగతికి చెందిన కె.స్వాతి, ద్వితీయ స్థానం ఏడో తరగతికి చెందిన ఎం.శ్రీనివాస్, ముడో స్థానంలో ఎ.నాగజ్యోతి ఎంపికయ్యారు. విజేతలకు ప్రథమ బహుమతి రు. 500, ద్వితీయ బహుమతి రూ. 300, తృతీయ బహుమతి రూ. 200 ఎంఎస్‌టీసీ సంస్థవారు ఈ నెల 15న ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రాజు, శ్రీనివాస్, రాజు, జాన్, మహాలక్ష్మీ, భవాణి, మాధవి, విద్యా కమిటీ వైస్ చైర్మన్ అనితలు పాల్గొన్నారు.



బొమ్మరాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాల్లో నీతి కథలను బోధిస్తున్న విద్యార్థులు

'రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రావడం ఖాయం'



మాట్లాడుతున్న బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిక్కునాయక్

కీసర రూరల్ : భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బిక్కునాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హరినాయక్ అధ్యక్షతన ఎస్టీ మోర్చా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రబుత్వం తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. రాష్ట్ర సర్కార్ ఎస్టీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో బీజేపీ గిరిజన మోర్చా బూతు స్థాయి నుండి పటిష్టం చేసేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాన బీజేపీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మురళీధర్‌గౌడ్, మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్, ఉపాధ్యక్షలు తేజ, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీజేవైఎం ఆధ్వర్యంలో 'ఖేల్-భారత్'

మేడ్చల్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో ఖేల్-భారత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కనుకుల రజినీకాంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కబడ్డీ పోటీలను నేడు కీసరలోని వర్ధన పాఠశాలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో దాదాపు 40 జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీలను వీక్షించడానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానుప్రకాష్, తేజ, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్

కీసర రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్ లాల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి ఓటర్ల నమోదు, సవరణ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం-6 పూరించి దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వేచేసి ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని ఆదేశించారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 5పోలింగ్ స్టేషన్ల వివరాలను, 2014 ఎన్నికలకు సంబంధించి కోర్టు కేసుల పరిష్కారం వివరాలను ఈ నెల 16లోగా సమర్పించాలని సూచించారు. సర్వీస్ ఓటర్ల వివరాలను సమర్పించాలని, జనన, మరణ రిజిస్ట్రార్‌ల డాటా ప్రకారం మరణించిన వారి పేర్లను ఓటరు లిస్టు నుంచి తొలగించాలని సూచించారు. ఓటర్ల అవగాహన కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి మాట్లాడుతూ సూచించిన ప్రతి అంశాలపై తగు చర్యలు తీసుకుని నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ సురేందర్‌రావు, కీసర, ఆర్‌డీఓ హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేడు కలెక్టరేట్‌లో క్రికెట్‌పోటీలు

కీసర రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు కలెక్టరేట్ ఆవరణలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు క్రికెట్ పోటీలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇందులో జిల్లా అధికారుల జట్టుతో పోలీసు అధికారుల జట్టు, ప్రజాప్రతినిదుల జట్టుతో మీడియా ప్రతినిధుల జట్లు తలపడుతాయని తెలిపారు. గెలుపొందిన జట్లు అదేరోజు ఫైనల్ మ్యాచ్‌లో తలపడుతాయని ఆయన పేర్కొన్నారు.

నక్షను పకడ్బందీ చేయాలి: జాయింట్ కలెక్టర్

శామీర్‌పేట రూరల్ : గ్రామంలో చేపట్టిన నక్షను పకడ్బందీగా చేయాలని మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో గ్రామ నక్షను రూపొందించుటకు ల్యాండ్ కమీషనర్ రీజినల్ జాయింట్ డైరక్టర్ బాస్కర్, ఇతర అదికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నక్ష నిర్వహించుటకు ఎంత మంది సిబ్బంది పనిచేస్తారని కలెక్టర్ అదికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూములను ముందుగా గుర్తించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆయన అదికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో నాలుగా కంట్రోల్ పాయింట్స్‌ను గుర్తించవలిసి వుంటుందని ఆర్‌జేడి, జేసి దృష్టికి తెచ్చారు. ఇట్టి విషయమై గ్రామంలోని ప్రాదమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, రాముల గుట్ట, చెరువు కట్టల ప్రాంతాల్లో కంట్రోల్ పాయింట్స్‌ను ఏర్పాటు చేయుటకు అదికారులు పరిశీలించారు. పాత మ్యాప్ ఆదారంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేను అత్యంత వేగవంతంగా, సమర్ధవంతంగా పూర్తి చేయాలని జేసి అదికారులకు సూచించారు. ఈ సర్వేను నిర్వహించుటకు అదికారులు ఐదు బృందాలుగా పనిచేయాల్సి వుంటుందని తెలిపారు. ఒక్కో బృందంలో సర్వేయర్, సహాయకుడు, వీఆర్ఏతో పాటు రైతులను కలుపుకొని సర్వే నిర్వహించాలని జేసికి అదికారులు వివరించారు. కంట్రోల్ పాయింట్స్ ఏర్పాటు అనంతరం సర్వేను వేగవంతం చేస్తామని అదికారులు జేసికి వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మండల సర్వేయర్ శ్రీనివాస్‌చారి, ఆర్ఐ సందీప్‌రెడ్డి, వీఆర్ఓ హరీష్, సర్పంచ్ శ్యామల, ఉపసర్పంచ్ నర్సిములు, వార్డు సభ్యులు చిత్తయ్య, పవన్, మాజీ సర్పంచ్ సత్తయ్య, సింగం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జేసీ ధర్మారెడ్డి

బౌరంపేట్‌లో రూ.3.50 కోట్లతో సంపు నిర్మాణం

దుండిగల్ : భౌరంపేట్ గ్రామ ప్రజల దాహార్థిని తీర్చడానికి రూ.3.50కోట్ల వ్యయంతో సంపు నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో రెండు లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ రిజర్వాయర్ ట్యాంక్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణం పూర్తికాగానే పైప్‌లైన్‌ల ద్వారా ఇంటింటికి తాగునీటి సౌకర్యం వస్తుందన్నారు. ఈ నీటి సరఫరాతో గ్రామ ప్రజల చిరకాల కళ నేరవేరుతుందని ట్యాంక్ నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మిషన్ భగీరథ పథకంతో తెలంగాణలో తాగు నీటి సమస్య పూర్తిగా సమస్య పోతుందని అందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్నీ గ్రామ పంచాయి తీలలో మంజూరైన రిజార్వాయర్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముమంగమ్మ, హెచ్ఎండబ్ల్యూ ప్రాజెక్ట్ జీఎం శివరాజ్, డీజీఎం మరియరాజు, ఎంపీటీసీ జగ్గారెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామాస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

సర్వాయి పాపన్నగౌడ్ జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

షాపూర్‌నగర్: శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి మహోత్సవము ఆదివారం 13వ తేదీన నగరంలోని రవీంద్రభారతిలో ఉదయం 11గంటలకు జరుగుతుందని, ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రమశక్తి అవార్డుగ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లో జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి తెలంగాణ విధానసభ చైర్మన్ స్వామిగౌడ్, ఎక్సైజ్ మినిష్టర్ పద్మారావు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మాజీఎంపి మధుయాష్కిగౌడ్, ఎంపి దేవేందర్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, ఎంపిలు సుమన్, నర్సియ్య గౌడ్‌లు పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణలో జైగౌడ్ ఉద్యమ కార్యవర్గం గ్రేటర్ అధ్యక్షులు కె. ప్రభులింగంగౌడ్, రాష్ట్రనాయకులు తాళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఎ. జగదీశ్వర్‌గౌడ్‌లు ఉన్నారు.



శామీర్‌పేట మండలం దేవర్‌యాంజాల్‌కు చెందిన మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి సోదరుడి కుమారుడి వివాహ వేడుక శుక్రవారం వెలమ ఫంక్షన్ హాలులో జరిగింది. వివాహ వేడులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, కర్నే ప్రభాకర్, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కెఎల్లార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మర్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, తదితరులు హాజరై వధువు మౌనిక, వరుడు వెంకటేశ్‌లను ఆశీర్వదించారు.

-- శామీర్‌పేట

'తల్లి పాలే బిడ్డకు తొలి టీకా'

జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి దాస్యానాయక్

కీసర రూరల్ : తల్లి పాలు బిడ్డకు మొదటి టీకాగా పని చేస్తుందని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి దాస్యానాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని బి బ్లాక్‌లో జిల్లా మహిళా శిశు సంరక్షణ శాఖ అధికారి స్వరూపారాణి అధ్వర్యంలో 25వ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు భాగంగా జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి ప్రాముఖ్యత, విశిష్టతపై జిల్లా శిశు సంరక్షణ శాఖ రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యానాయక్ మాట్లాడుతూ శిశువు జన్మించిన అర గంటలోపు ముర్రుపాలు పట్టడం వలన రోగ నిరోదక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వటం వలన తల్లికి బిడ్డకు ఆరోగ్యకరమే కాకుండా ఇద్దరి మధ్య అనుబంధాన్ని పెంచుతుందని వివరించారు. తల్లి పాల విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ పద్మావతి, ప్రాజెక్ట్ అఫీసర్స్ అకేశ్వర్, బవాని, ఉదయశ్రీ, సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు

కీసర రూరల్ : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శిలకు, బిల్‌కలెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మేడ్చల్ మండలంలోని సోమారం, ఎల్లంపేట్, రాయిలాపూర్, కీసర మండలంలో యాద్గార్‌పల్లి, కీసర, అంకిరెడ్డిల్లి, ఘట్‌కేసర్ మండలం ఘనాపూర్ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, బిల్‌కలెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ గ్రామ సర్పంచ్ చెక్‌పవర్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

చిన్నారులకు దుస్తుల పంపిణీ



మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖర్

శామీర్‌పేట : అనాథలకు సాయం చేస్తే భగవంతుణ్ణి ఆరాదించినట్లేనని ఎంపీపీ చంద్రశేఖర్ చెప్పారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామ పరిధిలోగల సేవ్ ఆల్ రీచ్ ఆల్ (సరస్) అశ్రమంలోని అనాథలకు తూంకుంట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రామచంద్రయ్యగుప్త సతీమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం దుప్పట్లు, తువాళ్లు, పండ్లు, ఇతర సామాగ్రి, బిస్కెట్లును ఎంపీపీ చంద్రశేఖర్‌తో పాటు దాత కుటుంబ సభ్యులు ప్రభాకర్‌గుప్త, రామచంద్రయ్యగుప్త, శ్రీనివాస్‌గుప్త, సాయిబాబాగుప్త, తదితరులు పంపిణీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

టికెట్ రాకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ

-డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి

యాలాల : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ రాకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందుతానని డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని అక్కంపల్లి, చెన్నారం, యాలాల గ్రామాల్లో ఆయన పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ కార్యర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడిగే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అందరి బాగోగులు చూసే వ్యక్తులను ఎన్నుకుని ఓట్లు వేయాలని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారని, వీరి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఓడినా గెలిచినా ప్రజల పక్షానే ఉంటామని అన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల బాగోగులు, సమస్యలు అడిగి తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. మాకు ఒక్కసారి అవకాశం ఇస్తే తాండూరులో చరిత్ర తిరగరాస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వీరేశం, డాక్టర్ సంపత్, శ్రీనివాసాచారి, భీమయ్య, మైనొద్దీన్, ముజీబ్, నర్సింహులు, రాములు, నాగయ్య పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యం పూర్తి చేయాలి

ప్రత్యేక అధికారుల సమావేశంలో కలెక్టర్ దివ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

వికారాబాద్ రూరల్ : మండలాల వారీగా హరితహారం లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ దివ్య ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో హరితహారంపైన ఆమె ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కకు సంబంధించిన వివరాలను హరిత పుస్తకంలో నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40 వేల మొక్కల నాటాలన్న లక్ష్యంలో ఎంత మేర ప్రగతి సాధించామనేది ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, ఈ విషయంలో ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని ఆమె సూచించారు. ఒక్కో అంగన్‌వాడి టీచర్ ఆధ్వర్యంలో 100 మొక్కలు నాటింపజేయాలని, ఒక్కో చిన్నారికి ఒక మొక్క వంతున పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి మొక్కకు సర్టిఫికేట్ తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. నాటిన ప్రతి మొక్కను బతికించేందులా కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సురేష్‌పొద్దార్, సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, డీఆర్‌వో సంధ్యారాణి, ఆర్డీవో విశ్వనాథం, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

వికారాబాద్ సీఐ బదిలీ

కొత్త సీఐగా వెంకటరామయ్య

అనంతగిరి/ తాండూరు : జిల్లాలో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ హైదరాబాద్ రీజియన్ ఐజీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. . వికారాబాద్ సీఐగా పనిచేస్తున్న జి.రవి సూర్యాపేట జిల్లా, కోదాడ రూరల్ సర్కిల్‌కు బదిలీ కాగా, తాండూరు సీఐగా పనిచేస్తున్న ఎం.వెంకట్‌రామయ్య వికారాబాద్ సీఐగా బదిలీపై వచ్చారు. నల్లగొండలో వీఆర్‌లో ఉండి డీజీ డయల్ -100 బాధ్యతలు పర్యవేక్షిస్తున్న కె.ప్రతాప్‌లింగంను తాండూరు సీఐగా బదిలీ చేశారు.

డిగ్రీ కళాశాల హుళక్కేనా!

కడియం హామీకి రెండేళ్లు...
కార్యరూపం దాల్చని డిప్యూటీ సీఎం హామీ...
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు నోచుకోని
వికారాబాద్ జిల్లా కేంద్రం
పరిగిలోనూ ఏర్పాటు కాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల..
ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనా ఊసేలేని వైనం
డివిజన్‌కో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యేనా?

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

వికారాబాద్ జిల్లా కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నోచుకోవడం లేదు. 2016, జూన్ నుంచి వికారాబాద్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొనసాగేలా చర్యలు తీసుకుంటామంటూ డిప్యూటీ సీఎం కడియం హామీ ఇంత వరకు అమలుకు నోచుకోలేదు. ఈ ఏడాది డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్ట్) వెబ్ ఆప్షన్లలో వికారాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమాచారం లేదు.గత నాలుగు దశాబ్దాలుగా వివిధ చదువులకు నిలయంగా కొనసాగుతున్న వికారాబాద్ పట్టణం ఇటీవల కాలం వరకు ప్రభుత్వ విద్యా సంస్థలకు మాత్రం నోచుకోలేకపోయింది. మారుమూల మండల కేంద్రాల్లో సైతం ప్రభుత్వ జూనియర్ కళాశాలు ఏర్పాటైనప్పటికీ...ఆరేళ్ల కిందటి వరకు వికారాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయలేకపోయారు. కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రత్యేక కృషితో ఎట్టకేలకు వికారాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైంది. అయితే జూనియర్ కళాశాల మంజూరు చేసిన అప్పటి పాలకులు కళాశాలకు పోస్టులు మంజూరు చేయడం విస్మరించారు. ఫలితంగా ఇద్దరు, ముగ్గురు అధ్యాపకులతోనే జూనియర్ కళాశాలను నెట్టుకుని వస్తున్నారు. ఇదిలా ఉంటే, 2015, సెప్టెంబర్ 24న వికారాబాద్ మండలం, కొంపల్లిలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యా శాఖా మంత్రి కడియం శ్రీహరి.. వికారాబాద్ పట్టణానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా మంజూరు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2016-17 విద్యా సంవత్సరం నుంచి పనిచేస్తుందని, వికారాబాద్ పట్టణం జిల్లా కేంద్రంగా ప్రకటించక ముందే తాము ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నామని ఆ సమయంలో కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఐదెకరాల స్థలం కేటాయిస్తే నెల రోజుల్లోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్రియ ప్రారంభిస్తామని అప్పట్లో ఆయన హామీ ఇచ్చినా.. ఇంత వరకు ఆ దిశగా ప్రయత్నాలు ముందుకు సాగకపోవడం శోచనీయం. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గత రెండున్నర దశాబ్దాలుగా విద్యార్థులు డిమాండ్ చేస్తూనే ఉన్నా పాలకులు వారి మొర పెడచెవిన పెడుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనైనా వికారాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటవుతుందని ఎంతో ఆశపడితే ఆ ఆశ కూడా ఆవిరవుతోంది. కనీసం ఈ విద్యా సంవత్సరం నుంచైనా వికారాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటవుతుందని ఎంతో ఆశపడ్డ విద్యార్థులకు ఈసారి కూడా తీవ్ర నిరాశ తప్పడం లేదు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు నోచుకునేదెప్పుడో....

జిల్లా కేంద్రమైన వికారాబాద్, పరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నోచుకోవడం లేదు. వికారాబాద్ జిల్లాలో మొత్తం 16 డిగ్రీ కళాశాలు ఉండగా, వాటిలో తాండూరు, కొడంగల్‌లలో మాత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, వికారాబాద్‌లో ఒక ఎయిడెడ్ కళాశాల ఉంది. మిగతా 13 ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో ప్రతిఏటా 15 వేల మంది విద్యార్థుల వరకు చదువుకుంటారు. వికారాబాద్, పరిగి పట్టణాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు చేస్తే ఎంతో మంది పేద విద్యార్థులకు డిగ్రీ చదువులు అందుబాటులోకి వచ్చేవి. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ముగియవచ్చినా కూడా వికారాబాద్, పరిగిలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రస్తావన లేకపోవడం గమనార్హం. దీంతో ఈ విద్యా సంవత్సరం కూడా ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించే అవకాశాలు లేవనేది సుస్పష్టం.

మహిళా డిగ్రీ కళాశాలలకు నోచుకోని జిల్లా..

ప్రతి డివిజన్‌కో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఈ విద్యా సంవత్సరంలో కార్యరూపం దాల్చే అవకాశాలు ఇక చాలా వరకు లేనట్లే. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లా కేంద్రంతో పాటు తాండూరు పట్టణంలో ప్రారంభమవుతుందని ఈ ప్రాంతాల విద్యార్థినులు ఎంతో ఆశపడ్డారు. ఈ ఏడాది మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు కాకపోవడంతో ఇతర కళాశాలల్లో చేరారు.



డిగ్రీ కళాశాలలు ప్రారంభించాలి

ఈ విద్యా సంవత్సరం నుంచి వికారాబాద్, పరిగిల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మూడో విడత డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈ కళాశాలల్లో చేరేందుకు ప్రత్యేక గడువు కేటాయించారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా వికారాబాద్, తాండూరు డివిజన్ కేంద్రాల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలు ప్రారంభించాలి.

- జె.కరుణాకర్‌రెడ్డి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్





రక్తం ప్యాకెట్లు నిల్వ ఉంచే ఫ్రిజ్‌లు, రక్తం నిల్వ సూచిస్తున్న బోర్డు

ఖాళీ..

బ్లడ్‌బ్యాంకులో రక్తం కరువు.. నిల్వలు లేవని చేతులేత్తేస్తున్న సిబ్బంది..
రక్త సేకరణకు ప్రణాళిక కరువు.. అత్యవసరానికే ఆపద..

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండాల్సిన రక్తనిధి (బ్లడ్ బ్యాంకు)లోనే రక్తం కరువైంది. అవసరమైన గ్రూపుల రక్తం అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రి నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. 300 యూనిట్ల రక్తం అందుబాటులో ఉండాల్సిన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో ప్రస్తుతం నాలుగు యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందంటే బ్లడ్ బ్యాంకు నిర్వహణ తీరు ఏ విధంగా ఉందనేది స్పష్టమవుతోంది. గత ఏడేళ్లుగా బ్లడ్ బ్యాంకు నిర్వహణ బాధ్యతలు పర్యవేక్షిస్తూ వచ్చిన రెడ్‌క్రాస్ సొసైటీ గత జూన్ 30న ఆ బాధ్యతల నుంచి తప్పుకుని ఆసుపత్రి నిర్వాహకులకు అప్పగించింది. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో లేక ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి, ముఖ్యంగా గర్భిణులకు ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు వికారాబాద్‌లో ఏడేళ్ల కిందట బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేశారు. 2009లో ఆర్‌సీహెచ్-2 ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా 9 రక్త నిధి కేంద్రాలు, 31 రక్త నిల్వ కేంద్రాలు ప్రారంభించారు. అప్పటి గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్ ప్రత్యేక శ్రద్ధ కారణంగా వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి అప్పగించారు. 300 యూనిట్ల రక్తం నిల్వ చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. రక్తం నిల్వ చేసేందుకు వీలుగా రెండు ఫ్రిజ్‌లు ఉన్నాయి. ఏ, బీ, ఏబీ, వో గ్రూపుల రక్తం అందుబాటులో ఉండేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. ఆర్‌సీహెచ్-2 ప్రాజెక్టు కాల పరిమితి గత జూన్ 30వ తేదీతో ముగియడంతో గత ఏడేళ్లుగా బ్లడ్ బ్యాంకు నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించిన రెడ్‌క్రాస్ సొసైటీ ఆ బాధ్యతలను ఆసుపత్రి నిర్వాహకులకు అప్పగించింది.

బ్లడ్ బ్యాంకులోనే రక్తం నిల్వలు కరవైతే... అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బంది వస్తుందనేది శుక్రవారం వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో చోటు చేసుకున్న సంఘటన రుజువు చేసింది. 300 యూనిట్ల రక్తం నిల్వ ఉండాల్సిన బ్లడ్‌బ్యాంకులో కేవలం నాలుగు యూనిట్ల రక్తం నిల్వలు మాత్రమే ఉండడం గమనార్హం. రక్తం సేకరించే చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న వారికి బ్లడ్‌బ్యాంకు నుంచి అవసరమైన రక్తం ఉచితంగానే అందజేయాల్సి ఉంటుంది. బయటి వ్యక్తులకైతే ఒక యూనిట్ రక్తం రూ.1050 తీసుకుని ఇస్తారు.

అవగాహన కరువు ...

రక్తం సేకరించేందుకు ప్రత్యేక రక్తదాన శిబిరాలు తరచుగా నిర్వహించాల్సి ఉంటుంది. వివిధ ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని రక్తదానం చేసేలా యువతను ప్రోత్సహించాల్సి ఉండగా ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగడం లేదు. ఏదో ఒక సందర్భంగా పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సేకరించిన రక్తం నిల్వలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి బ్లడ్ బ్యాంకులో స్టోరేజ్ చేస్తారు. విద్యా, ఉద్యోగ, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం ఇందుకు ఎంతగానో అవసరమవుతుంది. అయితే గత కొంత కాలంగా రక్తదాన శిబిరాలు గతంలో మాదిరిగా నిర్వహించడం లేదు. రక్తదానం చేసే విధంగా యువతకు అవగాహన కల్పించలేకపోతున్నారు. ఫలితంగా నిర్వహించే రక్తదాన శిబిరాలకు అంతంతమాత్రంగానే స్పందన ఉంటోంది. ఇదిలా ఉంటే, అవసరమైన రక్తం తీసుకుని వారికి తమ రక్తం ఇచ్చే స్పృహ కూడా ప్రజల్లో కరవవడం కూడా రక్తం నిల్వలు తక్కువగా ఉండడానికి కారణమవుతోంది.





కాప్రా సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆస్తి పన్ను వసూలు, ఓటరు జాబితా సవరణలపై ఆమె చర్చించారు. ఈ సమావేశంలో వాల్యూయేషన్ అధికారి రవీందర్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

-కాప్రా

'మొక్కలు నాటి సంరక్షించాలి'



మొక్క నాటుతున్న కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రావు

ఘట్‌కేసర్ రూరల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ కూడా చేపట్టాలని విజ్ఞాన్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రావు అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో గల విజ్ఞాన్ మహిళ ఇంజనీరింగు కళాశాలలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలని కోరారు. ప్రతి విద్యార్థి ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి నర్మద, అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్



మామిడి మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ చంద్రారెడ్డి

కీసర: హరితహార కార్యక్రమాన్ని యుద్దప్రాతిపాదికన చేపట్టి మొక్కలు నాటి సంరక్షించాలని నాగారం సర్పంచ్ కౌకుంట్ల చంద్రారెడ్డి కోరారు. మండలంలోని నాగారం గ్రామంలోని మహిళలకు శుక్రవారం ఆయన మామిడి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని కోరారు. ఇళ్లలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిషత్తు తరాలకు మంచిబాటలు వేయాలన్నారు. మహిళలు తమ ఇంటి అవరణలో పళ్ళమొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బిల్‌కలెక్టర్ పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్'లో భాగస్వాములు కావాలి



'సచ్ఛభారత్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్: స్వచ్‌భారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అవుశాపూర్ ఉపసర్పంచ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అవుశాపూర్‌లో శుక్రవారం అనురాగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధి నరేందర్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు నిర్మల్ పురస్కార్ పంచాయతీ

నేడు మురుగుతో సతమతం

ఘట్‌కేసర్: నాడు నిర్మల్ పురస్కార్ అవార్డు పొందిన గ్రామపంచాయతీ నేడు పారిశుధ్య సమస్యతో సతమతమవుతున్నది. పంచాయతీలో దాదాపు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పైపులైను పగిలిపోయి మురుగునీరు రోడ్లపై పారుతోంది. మండలంలోని ఎన్ఎఫ్‌సీనగర్ పంచాయతీలో 151 ఏకరాలలో న్యూక్లియర్ ఫ్లూయల్ కాంప్లెక్స్ పరిశ్రమ ఉద్యోగులు హౌసింగ్ సొసైటీ పేరుతో కాలని ఏర్పాటు చేశారు. చందుపట్లగూడ, బొక్కనిగూడ గ్రామాలను కలుపుతూ ప్రత్యేక గ్రామపంచాయతీగా ఎన్ఎఫ్‌సీనగర్‌ను ఏర్పాటు చేశారు. పేరుకే హెచ్ఎండీఏ లేఅవుట్ కానీ సగం ప్రాంతంలో అంతర్గత డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయకుండానే మిగతా ప్రాంతంలో హెచ్ఎండీఏ అనుమతులతో ఇళ్లు నిర్మించారు. ఆ కాలని ఏర్పాటయి దాదాపు 30 సంవత్సరాలు అవుతుండటంతో మురుగు నీటి పైపులైన్లు పగిలిపోయి ఎక్కడికక్కడ మురుగు ప్రవహిస్తోంది. అరకొర ఆదాయంతో నడుస్తున్న గ్రామపంచాయతీకి మురుగునీటి సమస్య తలనొప్పిగా మారింది. మొదటినుంచి ఒక్కొక్కటిగా మురుగునీటి లైన్లకు మరమ్మతులు చేస్తున్నప్పటికీ మరొక్కచోట సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒక వైపు స్వచ్ఛభారత్ అంటూ ప్రభుత్వం కసరత్తు చేస్తుండగా ఆ కాలనిలో మాత్రం ఎక్కడపడితే అక్కడే మురుగునీరు ప్రవహిస్తోంది. ఇదే విషయాన్ని మూడు నెలల నుంచి ప్రజాప్రతినిధులకు వివరించడంతో పాటు ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురావడంతో మండల పంచాయతీ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అందోలో భాగంగా మూడు నెలల క్రితం అండర్‌డ్రైనేజి నిర్మాణం కోసం పైపులను తెచ్చిపెట్టారు. కానీ పనులు మాత్రం పూర్తి చేయడం లేదు. దీంతో అడపదడప పడుతున్న వర్షాలకు ఇళ్లల్లోకి మురుగు నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందిచి చేపట్టిన పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



తాగునీటి సంపు దగ్గర పారుతున్న మురుగు



కేంద్రీయ విద్యాలయం ఎదుట..

మూడునెలల క్రితం పైపులు తెచ్చారు..



కాలనీలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పడంతో మూడు నెలల పైపులు తీసుకొచ్చారు. కానీ పనులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు. దీంతో వర్షం పడినప్పుడు మురుగునీరు ఇళ్ళలోకి వస్తుంది. తక్షణమే చర్యలు తీసుకోవాలి.

-చంద్రశేఖర్, ఎన్ఎఫ్‌సీనగర్

తీవ్ర దుర్వాసన వస్తోంది..



ఎక్కడపడితే అక్కడ మురుగునీరు నిలిచి కుంటలను తలిపిస్తుంది. సి2 సంపు సమీపంలో, కేంద్రీయ విద్యాలయం, ఏదులాబాద్ రోడ్డులో మురుగుసమస్య తీవ్రంగా ఉంది. సమస్యను పరిష్కరించాలి.

-సాయికుమార్, ఎన్ఎఫ్‌సీనగర్ కాలని

'ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు నాటాలి'

ఘట్‌కేసర్: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో 40వేల మొక్కలు నాటాల్సిందేనని మండల ప్రత్యేక అధికారి సత్తార్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీకి గతంలో నిర్దేశించిన 40 వేల మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఒకటి, రెండు పంచాయతీలు మినహా అన్ని పంచాయతీలలో 40 వేల మొక్కలు నాటేందుకు అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. అవకాశాలు లేని చిన్న పంచాయతీలలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి వాటిని నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ విషయంలో ఏ మాత్రం ఉపేక్షించిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభ, ఇవోపీఆర్డీ సునంద, కార్యదర్శులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి సత్తార్, పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

'కేబుల్ ఆపరేటర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలి'

ఘట్‌కేసర్: కేబుల్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని మండల కేబుల్ ఆపరేటర్ల సమావేశంలో తీర్మాణించారు. శుక్రవారం అన్నోజిగూడలో జరిగిన మండల కేబుల్ అపరేటర్ల సమావేశంలో పలు అంశాలను చర్చించారు. నకిలి ఎంఎస్‌వోలను కట్టడి చేయడంతో పాటు కేబుల్ అపరేటర్లకు గుర్తింపు కార్డుల కోసం కృషి చేయాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల కోర్ కమిటీ సభ్యులతో పాటు మండల నాయకులు భాస్కర్‌గౌడ్, వెంకటేష్, ఎండి సీరాజ్, రాంచందర్, సంజీత్, నాగభూషణం, చిలూగురి కుమార్, మధు పాల్గొన్నారు.

'విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి'

కీసర: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కీసర సర్పంచ్ చినంగిని గణేష్ అన్నారు. మండల కేంద్రంలోని కీసర ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం పెట్టే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాయిల శ్రావణ్ కుమార్ గుప్త, ఎంపీటీసీలు సభ్యులు బెలిదె రమేష్ గుప్త, మచ్చాని జంగయ్యయాదవ్, పాఠశాల చైర్మన్ రాజేశ్వరి, పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'దాతలు సహకరించడం అభినందనీయం'

కీసర: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని తిమ్మాయిపల్లి ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గీతాంజలీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం విద్యార్థులకు పుస్తకాలు పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, వెంకటేష్, అలివేలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గణేష్

ఆ బడికి అవ్వాల్సిందే..

ఫిదా

వికారాబాద్ అర్బన్: విద్యార్థులను ఆకట్టుకునే విధంగా బోధన చేయడంలో వికారాబాద్ మండలంలోని కొంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. వినూత్న పోకడలతో విద్యా బోధన చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారు. పాఠశాల గోడలపై పాఠ్యాంశాలు, జనరల్‌నాలెడ్జ్, ఇతర ముఖ్యాంశాల బొమ్మలు, వివరాలు పెయింటింగ్ చేయించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తూ కొంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. దాతల సహకారం తీసుకోవడంతో పాటు తమ పాఠశాల విద్యార్థుల కోసం తాము కూడా తమవంతు చేయూతను అందించేందుకు తమ సొండబ్బులు వెచ్చిస్తూ ఆ ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణను ఆహ్లాదకరంగా మార్చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు ఈ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేసిన ఉపాధ్యాయులు అందరితో శభాష్ అని అనిపించుకుంటున్నారు. తెలుగు, ఇంగ్లీష్ అక్షరాలతో పాటు అంకెలు, గుణింతాలు, ఒత్తులు, రాష్ట్రాలు, వాటి రాజధానులు, కార్టూన్ బొమ్మలు, కొత్తగా ఏర్పడిన జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర చిత్రపటం, భారతదేశ చిత్ర పటం, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ పదాలకు తెలుగు అర్థాలు, రాష్ట్ర చిహ్నాలు, మానవ శారీరంలో జీర్ణక్రియ, ఇతర అవయవాల పనితీరు ఇలా.. ఎన్నో రకాల పెయింటింగ్‌లను పాఠశాల ఆవరణలో వేయించారు. ఈ చిత్రాలను చూడగానే విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తిగా అర్థమయ్యే విధంగా బొమ్మలను వేయించారు. పాఠశాలలో పెయింటింగ్ కోసం ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా ఉపాధ్యాయులు దాతల సహకారాన్ని తీసుకున్నారు. అంతే కాకుండా తమ సొంత డబ్బులను కూడా పాఠశాల కోసం ఖర్చు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఊరెళ్ల విఠల్, ఉపాధ్యాయురాలు కరుణశ్రీ సొంతంగా డబ్బులు పోగు చేసుకుని పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారు.

రూ.40 వేలు మంజూరు చేసిన కలెక్టర్

ఇదిలా ఉంటే, పాఠశాల అభివృద్ధికి కలెక్టర్ దివ్య సహకారం కూడా ఉంది. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కలెక్టర్ లక్షలాది నిధులు విడుదల చేశారు. అందులో భాగంగా కొంపల్లి పాఠశాలకు రూ.40 వేలు విడుదల చేశారు. అదేవిధంగా ఈ నిధులతో పాటు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయురాలు కొన్ని డబ్బులు పోగు చేసుకోగా, మరికొంత డబ్బును దాతల నుంచి తీసుకుని పాఠశాలను బాగు చేసుకున్నారు.



పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్

పెయింటింగ్ వేసిన ఉపాధ్యాయురాలు కరుణ

విద్యార్థులకు అర్థమయ్యే తీరులో గోడలపై వేసిన పెయింటింగ్స్‌లో చాలా వరకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు కరుణశ్రీ వేసినవే కావడం విశేషం. ఇంగ్లీష్ పదాలు, అంకెలు.. బొమ్మలు, ఇలా గోడలపై వేయాల్సిన పెయింటింగ్‌ల గురించి ఆమె హెచ్‌ఎం విఠల్‌తో చర్చించారు. తానే తెల్ల చాక్‌పీస్‌తో గోడలపై ముందుగా స్కెచ్ వేశారు. కరుణశ్రీ వేసిన స్కెచ్‌లో పెయింటర్ రంగులు వేసి తుది మెరుగులు తీర్చిదిద్దారు. పాఠశాల ఆవరణలో ఏ వైపు చూసినా రంగులమయంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ప్రైవేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోనట్లుగా కొంపల్లి ప్రాథమిక పాఠశాల కనిపిస్తోంది.



కొంపల్లి ప్రాథమిక పాఠశాల

- కొంపల్లి ప్రాథమిక పాఠశాలలో వాల్ రైటింగ్, వాల్ టీచింగ్ బోధన
- విద్యార్థులను ఆకట్టుకునేలా విద్యాభ్యాసం
- తరగతి గోడలపై పాఠ్యాంశాల చిత్రాలు
- దాతల విరాళం, ఉపాధ్యాయుల కృషి
- అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న కొంపల్లి ప్రాథమిక పాఠశాల





మధ్యాహ్న భోజనానికి ముందు ప్రార్థన చేస్తున్న విద్యార్థులు, పాఠశాల గోడపైన వేసిన వాల్ పెయింటింగ్

చదువుతో పాటు ఆటాపాటలు..

పాఠశాలకు వచ్చే విద్యార్థుల్లో ఎవరైనా గైర్హాజరైతే కారణమేమిటనేది తెలుసుకుంటున్నారు. అదేవిధంగా అనారోగ్యం, అత్యవసర కారణాలు కాకుండా కావాలనే పాఠశాలకు గైర్హాజరైనట్లు తెలిస్తే మాత్రం విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా కృషి చేస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా చేయడమే కాకుండా ఆట పాటల్లోనూ రాణించేలా కృషి చేస్తున్నారు.



తరగతి గదిలో అందంగా వాల్ పెయింటింగ్

సులభంగా విద్యాబోధన..

కరుణశ్రీ, ఉపాధ్యాయురాలు కొంపల్లి



మా పాఠశాలను ప్రైవేట్ పాఠశాల కంటే బాగా నడిపించాలనేది మా లక్ష్యం. సులభంగా భోదిస్తున్నాం. మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫాం ప్రతి పిల్లవాడికి చేరాలి. మా వంతుగా కొంత డబ్బు పోగు చేసుకోవడమే కాకుండా, దాతల సహకారంతో మా పాఠశాలను అభివృద్ధి చేసుకుంటున్నాం.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలి

విఠల్, ప్రధానోపాధ్యాయులు



కలెక్టర్ గారు ఇచ్చిన నిధులతో పాఠశాలను అభివృద్ధి చేసుకున్నాం. పాఠశాల అభివృద్ధిలో కొంత దాతల సహాయం కూడా ఉంది. పాఠశాలలో బోరుతో పాటు మరుగుదొడ్లు నిర్మించుకున్నాం. మా పాఠశాల బాగుండాలి. మా వద్ద చదివే విద్యార్థులు బాగుపడాలన్నదే మా లక్ష్యం.

జీఎస్టీ అమలు అంతంతే..

కొడంగల్: జీఎస్టీ అమలుకు ముందు వ్యాట్ పరిధిలో దాదాపు 4,601 మంది డీలర్‌లుఉండగా వీరందరూ జీఎస్టీ పరిధిలోకి క్రమంగా వస్తున్నారు. 4,153 మంది వ్యాపారులకు యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. వీరందరూ కంప్యూటర్‌లను అమర్చుకొని ఆన్‌లైన్ ద్వారా బిల్లులను వినియోగదారులకు అందించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా బిల్లింగ్ చేస్తున్న వారు మాత్రం పరిమితంగానే ఉన్నారు. ఎందుకంటే సర్వర్‌డౌన్ కావడం, ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపుకు ఇబ్బందిగా ఉండటంతో జీఎస్టీతో బిల్లుల జారీ అత్యంత పరిమితంగానే ఉంది. డిజిటల్ సంతకాలకు 2,250 మంది దరఖాస్తులు చేయగా 1,360 మందికి డిజిటల్ సంతకాల అనుమతి రావాల్సి ఉంది. 2016-17లో జిల్లాలో వాణిజ్య పన్నుల ద్వారా రూ.16.07 కోట్ల ఆదాయం సమకూరగా గత ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోనే రూ.6.22 కోట్ల ఆదాయం వ్యాట్, సీఎస్‌టీ ద్వారా సమకూరింది. వినోద పన్ను, వృత్తి పన్నుల ద్వారా లక్షల ఆదాయం వచ్చింది. గత సంవత్సరంతో పోల్చితే ఆదాయం గణనీయంగా పెరగగా జీఎస్టీ అమలుతో మరింతగా పెంపుదల ఉండోచ్చునని భావిస్తున్నారు. జీఎస్టీ లైసెన్స్ పొందిన వ్యాపారులంతా తమ క్రయవిక్రయాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జిల్లాలో 11 వేలకు పైగా దుకాణాలు, ఇతరాత్ర లావాదేవీలు జరుగుతుండగా వీరందరూ తప్పనిసరిగా జీఎస్టీ లైసెన్స్‌ను తీసుకొని ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేయడం, కంప్యూటర్ బిల్లింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ వేలాది దుకాణాల్లో కంప్యూటర్లే లేకపోగా ఇప్పటి వరకు కనీసం లైసెన్స్ నమోదుకు కూడ చర్యలు చేపట్టనందన వస్తు సేవల పన్ను అమలు అంతంతమాత్రంగానే ఉంది. నిత్యావసరం, అత్యవసరం, మౌలికం, వినియోగం, విలాసం తదితర కేటగిరీలుగా విభజించి నాలు స్లాబుల పన్నునే అమలు చేస్తున్నారు. పన్నులేని వస్తువులను మినహాయించి మిగతా వాటిల్లోని 1,207 రకాలను విభజించి కేటగిరీల వారీగా 5, 12, 18, 28 శాతంగా విభజించి పన్నులను వసూలు చేయాలి. కానీ నెల రోజులు గడుస్తున్నా ఏ వస్తువుల ధరలు పెరిగాయో, ఏవి తగ్గాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు లాగిన్లై వివరాలను అప్‌లోడ్ చేసినప్పుడు వీరికి ఏఆర్ఎన్ నెంబర్ వస్తుంది. రెండు నెలల వరకు ఈ నెంబర్ ఆధారంగా లావాదేవీలను జరపవచ్చును. తర్వాత శాశ్వత జీఎస్టీ నెంబర్‌ను కేటాయించడం జరుగుతుంది. జిల్లా ప్రజలు వినియోగించే వాటిలో ప్రధానంగా ప్యాకింగ్‌లో లేనివే అధికంగా ఉండటంతో పన్నుల భారం అంతగా కనిపించడం లేదు. కూరగాయలు, ఆహార ధాన్యాలు, విద్యా సేవలు, వైద్య సేవలు, గాజులు, చేనేత వస్త్రాలు, తాజా మాంసం, చేపలు, చికెన్, బ్రెడ్, తేనె, గోధుమ, మైదా, శనగపిండి, పండ్లు, ఉప్పు తదితర వస్తువులపై ఎలాంటి పన్ను ఉండదు. 5 శాతం పన్ను పరిధిలోకి ప్యాకింగ్ చేసిన బియ్యం, పాలపొడి, పన్నీర్, వంటగ్యాస్, నూనెలు, మ్యాట్‌లు, కిరోసిన్, చక్కెర, ఔషధాలు, పిజ్జాబ్రెడ్, టీకాఫీ, మసాలాలు, జీడిపప్పు, చిన్న రెస్టారెంట్‌లు, రూ.500లోపు చెప్పులు, రూ.50లక్షల్లోపు టర్నోవర్, యంత్ర పరికరాలు, పాడిపరిశ్రమ, శీతలగృహాలు, టాక్సీసేవలు ఉన్నాయి. 12 శాతం పన్ను పరిధిలోకి పండ్ల రసాలు, ఆయుర్వేద మందులు, జామ్‌జెల్లీ, డ్రైఫ్రూట్స్, సైకిళ్లు, కుట్టు మిషన్లు, ఆట వస్తువులు, సెల్‌ఫోన్‌లు, పాల డబ్బాలు తదితరాలు ఉండగా 18 శాతం పన్ను పరిధిలోకి పురుగు మందులు, ఇన్‌స్టంట్‌ఫుడ్, ఎలక్ట్రానిక్ బొమ్మలు, కెమెరాలు, మానిటర్లు, స్పీకర్లు, హెల్మెట్‌లు, ఎలక్ట్రానిక్ స్టవ్‌లు, మినరల్ వాటర్, ఐస్ క్రీములు, కేకులు, స్టీలు సామాగ్రి ఉండనున్నాయి. 28 శాతం పన్ను పరిధిలోకి మోటార్ సైకిళ్లు, ఆటోమొబైల్, తయారైన బీడీలు, చాక్లెట్లు, పాన్‌మసాలా, శీతల పానీయాలు, రంగులు, హెయిర్‌డై, షాంపూ, షేవింగ్ క్రీమ్, వాటర్‌హీటర్, ఏటీఎం వస్తువులు ఉన్నాయి. అయితే ఆన్‌లైన్ బిల్లింగ్ లేకపోవడంతో బిల్లింగ్‌లో తేడా ఏ మాత్రం తెలియడం లేదు.

తేడా తెలియడం లేదు

- వెంకటయ్య, ఉప్పర్‌పల్లి



జీఎస్టీ పన్ను విధానం అమలై నెల రోజులు గడుస్తున్నా ఏ వస్తు వుల ధరలు తగ్గాయో, ఏ వస్తువుల ధరలు పెరిగాయనే విషయం తెలియడం లేదు. ఏ దుకాణం లోనూ ఆన్‌లైన్ కంప్యూటర్ బిల్లింగ్ లేకపోవడంతో ధరల నిర్ణయం, పన్నుల వసూలు ఏదీ తెలియడం లేదు. ఆన్‌లైన్‌లో బిల్లులను అందిస్తే పన్నును ఎంత తీసుకు న్నారనే దానిపై తెలిసేందుకు అవకాశం ఉంటుంది.

ప్రభావం కనిపిస్తుంది

- రమేశ్‌లాహోటి, వ్యాపారి, కొడంగల్



చాలా రకాల వస్తువులపై జీఎస్టీ పన్ను ప్రభావం కనిపిస్తుంది. కిరాణ సామగ్రి, కంపెనీల వస్తువులపై ఉత్పత్తి పన్నును విధించిన తర్వాతే పంపించడం జరుగుతుంది. కంప్యూటర్ బిల్లిం గ్‌తో విక్రయిస్తే చాలా మంది ధర లు ఎక్కువగా ఉంటాయని సందే హిస్తారు. అన్ని చోట్ల కంప్యూటర్ బిల్లింగ్‌ను ఒకే సారి అమలు చేస్తే వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుంది.

యువత.. దేశ భవిత..

- యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమే
- ప్రపంచ శాంతి-యువత అనే థీమ్‌తో ఈ సారి వేడుకలు
- నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం



మూఢనమ్మకాలపై భగత్ సింగ్ కల్చరల్ బృందం అవగాహన

దేశాభివృద్ధికి యువశక్తే ప్రధాన వనరు. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమాలు చేపట్టాలన్నా, పోరాడి హక్కులు సాధించుకోవాలన్నా, అవినీతికి వ్యతిరేకంగా గళం విప్పాలన్నా, సమస్యల పరిష్కారానికి పిడికిలి బిగించాలన్నా, సమాజంలో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నా.....ఇవన్నీ ఒక్క యువతకే సాధ్యం. ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో ప్రభుత్వాల పనితీరును సైతం యువత ప్రభావితం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. దేశ వ్యాప్తంగా జరిగిన అనేక సంఘటనలు దీనిని రుజువు చేశాయి కూడా. అందుకే సమ సమాజ నిర్మాణంలో యువత పోషిస్తున్న పాత్రను, యువత గొప్పతనాన్ని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఆగస్ట్ 12న అంతర్జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

-వికారాబాద్ ఫీచర్స్:

ఈరోజునే ఎందుకంటే....

యువత బాధ్యతలు నిర్వహించే మంత్రుల ప్రపంచ సదస్సు చేసిన సిఫార్సు మేరకు 1999లో ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆగస్ట్ 12వ తేదీని అంతర్జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటిస్తూ తీర్మానం



మొక్కలు నాటుతున్న ఎన్నారం కలర్స్ యూత్ సభ్యులు

చేసింది. ఇందులో భాగంగా ఈ రోజున వర్క్ షాపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా జాతీయ, స్థానిక ప్రభుత్వ అధికారులను, యువజన సంఘాలను భాగస్వాములను చేయాలని సూచించింది. అంతే కాకుండా ప్రతీ ఏటా ఈ దినోత్సవాన్ని ఒక ప్రత్యేక థీమ్‌తో జరపాలని నిర్దేశించింది. ఐరాస సూచన మేరకు అన్ని దేశాలు సైతం ఈ సంప్రదాయాన్ని కొనసాగించాయి. ప్రస్తుతం 150కు పైగా దేశాల్లో ఏటా యువజన దిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ప్రపంచ శాంతి సాధనలో యువత పాత్ర అనే థీమ్‌తో వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు.

యువతను ప్రోత్సహించేందుకు నెహ్రూ యువకేంద్రం..

దేశాభివృద్ధిలో యువత అవసరాన్ని, ప్రాముఖ్యతను గుర్తించిన ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేకంగా నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) అనే ఓ సంస్థను ఏర్పాటు చేసింది. ఎన్‌వైకే ప్రతి ఏటా పలు విడతలుగా యువత అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నది. ముఖ్యంగా యువతీ, యువకులకు ఆసక్తి గల రంగాల్లో సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. సమాజ సేవా, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చైతన్యవంతుల్ని చేస్తోంది. సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించి ప్రతిభ గల వారికి ప్రోత్సాహకాలను అందిస్తోంది. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టే యువజన సంఘాలకు ప్రత్యేకంగా అవార్డులు ఇవ్వడంతో పాటు రూ.25 వేల నగదు బహుమతిని అందిస్తోంది. ప్రభుత్వ పథకాల ప్రచారంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాల నిర్వహణలోనూ ఉత్తమ సంఘాలుగా ఎంపికైన వారికి ప్రాతినిధ్యం కల్పిస్తోంది.

జిల్లాలో 180 యువజన సంఘాలు..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 501 యువజన సంఘాలు ఉండగా వికారాబాద్ జిల్లాలో 180 వరకు వివిధ రకాల యువజనసంఘాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వ గుర్తింపు లేకున్నా సమాజ సేవ చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ గొప్ప పేరు సంపాదిస్తున్నాయి పలు యువజన సంఘాలు.

సమాజ సేవలో ముందుంటున్న యువత

జిల్లాకు చెందిన పలు మండలాల యువత సామాజిక, సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందంజలో ఉంటూ అందరి ప్రశంసలు పొందుతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ యువత చిరస్మరణీయమైన పాత్రను పోషించింది. అలాంటి కొన్ని యువజన సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలను ఓ సారి పరిశీలిస్తే.....

కలర్స్ యూత్, యెన్నారం....

కోట్‌పల్లి మండలం యెన్నారం గ్రామానికి చెందిన కలర్స్ యూత్, జన జాగృతి కళా బృందం సభ్యులు సామాజిక, సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందున్నారు. గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, మురుగు కాలువలు శుభ్రం చేయడం, రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చడం, తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం వంటి సామాజిక కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ గల విద్యార్థులకు చేయూతను అందిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు.

ఆదర్శం వివేకానంద యూత్...

సామాజిక, సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు కుల్కచర్ల మండల కేంద్రానికిచెందిన వివేకానంద యూత్ సభ్యులు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాటి పరిష్కారానికి నడుం బిగిస్తున్నారు. పారిశుధ్యం మెరుగుపరిచేందుకు తరచూ శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జాతీయ పండుగలతో పాటు దేశ నాయకుల జన్మదిన వేడుకలను ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంచే కార్యక్రమాలను చేపడుతున్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహిస్తున్నారు.

సామాజిక సేవలో నాగసమందర్ ఎన్‌వైకే సభ్యులు...

నాగసముందర్ గ్రామానికి చెందిన ఎన్‌వైకే సభ్యులు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ మన్ననలు పొందుతున్నారు. తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయడం, వీధుల్లో చెత్తా, చెదారాన్ని ఏరివేయడం, రోగాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి పనులు నిర్వహిస్తున్నారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు తగు చర్యలు చేపట్టారు. వాటిని శుభ్రం చేసి తాగునీటి సౌకర్యం కల్పించారు.

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య...

తెలంగాణ ఉద్యమంలో జిల్లాకు చెందిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సభ్యులు కీలకపాత్ర పోషించారు. తమ నృత్య ప్రదర్శన, జానపద గేయాలు, తెలంగాణ ఆట, పాటలతో ఈ ప్రాంతంలో ఉద్యమానికి ఊపు తెచ్చారు. ఇందులో సభ్యులుగా ఉన్న దోమ, కుల్కచర్ల, పరిగి మండలాల యువకులు బృందంలో పని చేస్తూ ఉద్యమ సమయంలో జైలుకు కూడా వెళ్లారు.

మూఢనమ్మకాల నిర్మూలనే ధ్యేయం....

జిల్లాకు చెందిన భగత్ సింగ్ కల్చరల్ అకాడమీ సభ్యులు మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ముఖ్యంగా మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలో అనేక చోట్ల ప్రదర్శనలు ఇచ్చారు. మన రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలోనూ శంకర్ అనే యువకుడి నాయకత్వంలోని ఈ కళా బృందం సభ్యులు విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌వైకే ఆధ్వర్యంలో నిర్వహించిన పలు రాష్ట్ర, జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు.

ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే మరిన్ని కార్యక్రమాలు...



యువజన సంఘం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వంతో పాటు అధికారులు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నాం. ముఖ్యంగా మొక్కల సంరక్షణ చేపట్టాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలపడానికి విశేష కృషి చేస్తున్నాం. అందుకే హరితహారంలో మేము కూడా భాగమై పెద్ద ఎత్తున మొక్కలు నాటాం.

-దేవయ్య, కలర్స్ యూత్ అధ్యక్షుడు

యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమే..



ఈ ప్రపంచంలో యువత తలచుకుంటే సాధించలేనది అంటూ ఏదీ ఉండదు. కానీ వారికి తగినంత అండ అవసరం. ఎందుకంటే సమాజ సేవ ఎంతగా చేయాలని ఉన్నా వారి ఆర్థిక పరిస్థితి సహకరించకపోవచ్చు. కాబట్టి కష్టపడే లక్షణం ఉన్న యువజన సంఘాలను ప్రభుత్వం చేయూతనివ్వాలి. అదే సమయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపించాలి.

- సుధాకర్‌రెడ్డి, వివేకానంద యూత్, ఎన్కెతల

రయ్..రయ్.. బుల్లెట్

- బుల్లెట్ వాహనాలపై యువతకు పెరుగుతున్న ఆసక్తి
- ధర ఎక్కువైనా వాటిపైనే మొగ్గుచూపుతున్న టీనేజ్

అనంతగిరి : సాధారణంగా కుర్రకారుకు ద్విచక్ర వాహనాలంటే విపరీతమైన మోజు. ఎవరి తాహతకు తగ్గ వారు చిన్న పాటి ద్విచక్రవాహనాల నుంచి భారీ ద్విచక్ర వాహనాల వరకు కొనుగోలు చేసి రై రై మంటూ రోడ్లపైకి ధూసుకు పోతుంటారు. కొంతమందికి చప్పుడు ఎక్కువ చేసే ద్విచక్ర వాహనాలు ఇష్టమైతే మరికొందరికి చూసేందుకు ఆకర్శనీయంగా ఉండే ద్విచక్రవాహనాలు ఇష్ట పడుతుంటారు. గతంలో బుల్లెట్ ద్విచక్ర వాహనాలు పోలీసుల వద్ద కనిపించేవి. గ్రామాల్లోకి బుల్లెట్ చప్పు డు వినిపిస్తే పోలీసులు వచ్చారనే భావించేవారు గ్రామస్థులు. తరువాతి కాలంలో బుల్లెట్ ద్విచక్రవాహనాలు సాధా రణ వ్యక్తులు సైతం కొనుగోలు చేసి వాడటం ప్రారంభించారు. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో బుల్లెట్ వాహనాలపై యువతకు మోజు పెరుగుతంది. సాధారణ వాహనాలతో పోలీస్తే ధర మూడు రెట్లు ఎక్కువగా ఉంటుంది. అవి ఇచ్చే మైలేజ్ సైతం సాధారణ ద్విచక్ర వాహనాల కంటే చాల తక్కువగా మైలేజ్‌ను ఇస్తాయి. ఒక బుల్లెట్ ఖరీదులో సాధారణ కారును కొనుగోలు చేయవచ్చు. అయినా బుల్లెట్‌కు ఉంటే ప్రత్యేక హుందాతనంతో వాటిపై తిరిగేందుకే యువకులు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ బుల్లెట్‌లలో ప్రారంభ ధర రూ.1.30 లక్షల నుంచి రూ.2 లక్షలు ఆపైనే షోరూం ధరలు ఉన్నాయి.

అనంతగిరిలో బుల్లెట్ వాహనాల సందడి

శని, ఆదివారాలు వస్తే చాలు అనంతగిరి పర్యాటక కేంద్రానికి వందల సంఖ్యలో బుల్లెట్ వాహనాలతో సేదతీరేందుకు యువతు అనంతగిరికి వస్తుంటారు. ఎక్కువగా హైదరాబాద్ ప్రాంతం నుంచి గుంపులుగుంపులుగా బుల్లెట్ ద్విచక్ర వాహనాలతో వస్తుంటారు. ఇక్కడి నుం డి కోట్‌పల్లి తదితర ప్రాంతాలకు వెల్లి సేదదీరుతుంటారు. ఇందులో బుల్లెటరర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీకెండ్ ఈ వెంట్‌లో ఎక్కువగా అనంతగిరికి వస్తుంటారు. ఈ క్లబ్ గత దశాబ్దానికి పైగానే నడుస్తుంది. ఇందులో బుల్లెట్ వాహనం ఉన్న వారు రిజిస్టర్ చేసుకుంటే క్లబ్ నుంచి నిర్వహించే ఈవెంట్లలో పాల్గొనేందుకు వీలుంటుంది.

బుల్లెట్‌పై ప్రయాణిస్తే ఆలసట తెలియదు



బుల్లెట్ వాహనాన్ని తాను గత ఎనిమిది సంవత్సరాలుగా వాడుతున్నాను. ఈ వాహనంపై ఎంతదూరం ప్రయాణించినా అలసట రాదు. పెట్రోల్ మైలేజ్ సాధారణ ద్విచక్ర వాహనంతో పోల్చితే చాల తక్కువ మైలేజ్ ఇస్తుంది. ఈ బుల్లెట్ వాహనాన్ని నడిపేందుకు అలావాటు పడ్డాక ఇతర వాహనాలు నడిపేందుకు ఆసక్తి ఉండదు. ఎలాంటి దారుల్లోనైనా సునాయాసంగా ఈ వాహనంపై వెల్లవచ్చు.

- బధ్ధం మహిపాల్‌రెడ్డి, బీజేవైఎం, జాతీయ కార్యదర్శి

అందరిలో ప్రత్యేకంగా కనిపిస్తాం...



తాను రాయల్ ఎన్‌ఫిల్డ్ కొనుగోలు చేశాను. దీనిపై కళాశాలకు వెల్లడం నాకు ఇష్టం, అందరిలో ఒకరిగా కాకుండా ప్రత్యేకంగా కనిపిస్తాం. దూర ప్రయాణం చేసినా పెద్దగా అలసట అనిపించదు. ప్రస్తుతం యువకుల్లో ఎక్కువగా ఈ బుల్లెట్ వాహనాలపై ఆసక్తి పెరుగుతుంది. ఒకప్పుడు నగరాల్లోనే కనిపించేవి. ప్రస్తుతం వికారాబాద్ పట్టణం లాంటి ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి.

- రవితేజ, వికారాబాద్

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరో స్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్యదిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్ల మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్


కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.



రక్షించుకుందాం !

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!


సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులు వేయండి




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు **జంతర్‌మంతర్ :** 1. చిలుక 2. మరుపు 3. పిలుపు **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజిగిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇన్సోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00,12.00,5.00,5.15,7.45,10.30,10.45
PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45	అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50	సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15	ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00	స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30	రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15	స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15	వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS	9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR Cinemas Inorbit Mall	10.30,1.35,4.20,7.05,10.10
PVR Cinemas RK Complex	బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Cinemas Central Mall	10.55,2.00,4.25,7.15,10.25
PVR Cinemas Froum Mall	10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall	10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall	- 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet	- 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet	శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur	- 10.10,1.10,4.10,7.10,10.10
Asian SPR Multiplex Kukatpally	10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur	10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika Movieplex Kapra	10.30,4.20,7.20,10.20
Asian Cine Square Uppal	10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet	10.35,1.15,4.30,7.20,10.15
Miraj Cinemas	- దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar	10.45,4.15,7.15,10.15
Asian Cinemas	10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian	10.35,1.25,4.20,7.20,10.20
SVC Cinemas	కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 Cinemas	9.40,10.00,12.40,3.50,6.55,10.00

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS	10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL	10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
PVR CENTRAL MALL	ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL	10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall	10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda	ఎ/సి - 10.10,4.05,10.00
Big Cinemas AMEERPET	10.50,1.30,7.50,10.50
Big Cinemas SHAMEERPET	ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY	కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI	మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR	అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN SPR MULTIPLEX KUKATPALLY	ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR	10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA	10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL	10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet	10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS	- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK MULTIPLEX L.B.NAGAR	11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS	10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN	10.30,1.40,4.30,7.30
SVC CINEMAS	- కరీంనగర్ 11.00,7.45,10.40
S2 CINEMAS WARANGAL	- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30	సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15	విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30	గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30	విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15	రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15	SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

తాండూరు : కొడంగల్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన మహిళ రైతులు కుటుంబ సభ్యులతో కలిసి తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద ఆందోళనకు దిగారు. సర్పంచ్ దామోదర్‌రెడ్డి వాహనం బయటికి రాకుండా అడ్డుకున్నారు. రుద్రారం గ్రామానికి చెందిన నర్సమ్మ, బాలమ్మకు సంబంధించి సర్వేనెంబర్-404లో 12ఎకరాల భూమి ఉంది. అందులో 3 ఎకరాలు పాఠశాల కోసం సాదాబైనామా కాగితంలో రాసి ఇచ్చారని వీఆర్వో ప్రతాప్ ఎరెడ్డి 2006లో సర్వే చేయిస్తుండగా, అడ్డుకున్న రైతులు అప్పట్లో నారాయణపేట్ సబ్ కలెక్టర్ కోర్టును ఆశ్రయించారు శుక్రవారం కోర్టులో కేసు హియరింగ్‌కు రావడంతో మహిళ రైతులతోపాటు వీఆర్వో ప్రతాప్ రెడ్డి, సోదరుడు గ్రామ సర్పంచ్ దామోదర్‌రెడ్డి హాజరయ్యారు. సాదాబైనామా పత్రాలపై భూమి అమ్మలేదనీ, 1960 నుంచి మా భర్తల పేరిట భూమి ఉందని, వీఆర్వో, సర్పంచ్‌లు పత్రాలు సృష్టించి మా భూమిని తీసుకోవాలని చూస్తున్నారని మహిళ రైతులు నిరసన తెలిపారు. కాగా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి సర్పంచ్ వాహనం బయటకు రాకుండా ప్రధాన గేటు వద్ద వారు పడుకున్నారు. దీంతో మహిళ పోలీసులు రంగప్రవేశం చేసి వారిని బలవంతంగా బయటికి పంపించారు. ఈ కేసును తిరిగి 19వ తేదీకి వాయిదా వేశారు. గ్రామస్థులు డబ్బులు చందా వేసుకుని పాఠశాల కోసం 3 ఎకరాల భూమిని కొన్నారని ఆ గ్రామ సర్పంచ్ పేర్కొంటున్నారు.

ఇసుక తరలింపు వాస్తవమే..

బషీరాబాద్ : ఇసుక తరలింపు భారీఎత్తున జరిగింది వాస్తవమేనని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటయ్య అన్నారు. కాగ్నానది పరిధి తెలంగాణ-కర్ణాటకకు ఏ మేరకు వస్తుందో సర్వేచేసి గుర్తించి అక్రమార్కులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'తోపాటు వివిధ పత్రికల్లో ప్రచురితమైన ఇసుక అక్రమ తరలింపు కథనాలకు తాండూరు సబ్ కలెక్టర్ సందీప్ కుమార్ తీవ్రంగా స్పందించారు. సబ్ కలెక్టర్ ఆదేశానుసారం తహసీల్దార్ వెంకటయ్య, ఎస్ఐ షర్ఫొద్దీన్, ఆర్ఐ, వీఆర్వోలు తెలంగాణ-కర్ణాటక సరిహద్దు కాగ్నా నదిలో ఇసుక తరలింపు ప్రాంతాన్ని పరిశీలించారు. అనుమతి పత్రాలు ఉన్నాయని కాంట్రాక్టర్ ఫోన్‌లో వివరించడంతో పత్రాలు తీసుకొచ్చి చూపించాలని, అప్పటివరకు ఇసుక తరలింపు నిలిపివేయాలని హెచ్చరించినట్లు తహసీల్దార్ చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో సర్వే చేసి హద్దులు తేలుస్తామని తెలంగాణ ప్రాంతంలోకి వచ్చే నదిలోంచి ఇసుక తవ్వినట్లు తేలితే ఎవరైనా సరే వదిలిపెట్టమని తహసీల్దార్ తెలిపారు. కాగా అక్రమార్కులు ఇసుకను తరలించుకుపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ఎం.నరేష్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

ఊరట..



●వర్షాలతో రైతులకు ఊరట ● మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తోన్న వర్షాలు

●7081హెక్టార్లకు గానూ 6,500హెక్టార్లలో సాగు● ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తున్న అన్నదాతలు

●మూడురోజుల్లో రెట్టింపు స్థాయిలో పెరిగిన సాగు విస్తీర్ణం

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. భూగర్భజలాలు కూడా అంతంత మాత్రంగానే పెరిగాయి. గత సీజన్‌లోనూ అదను దాటుతున్నప్పటికీ వర్షాలు కురవలేదు. పొలాల్లో మొలిచిన మొక్కలు ఎండిపోయాయి. దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురిస్తేనే పంటలు వేయాలన్న యోచనలో ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలన్నర పూర్తయింది. ఈ సారి వాతావరణశాఖ ప్రకటించినట్టుగానే ముందస్తుగా వర్షాలు కురిసినప్పటికీ, ఆశించిస్థాయిలో పంటలను సాగుచేయలేదు. ఇప్పటివరకు అన్ని మండలాల్లోనూ సాధారణ వర్షపాతం నమోదైంది. దీంతో రైతులు వరిని నాటాలా? వద్దా? అన్న సందిగ్ధంలో పడ్డారు. అయితే జిల్లాలో గత మూడురోజులుగా ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ఘట్‌కేసర్, కీసర మండలాల్లో భారీ వర్షం కురిసింది. జిల్లాలో బుధవారం 13.04మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదైంది. అదేవిధంగా గురువారం 31మిల్లీమీటర్లు, శుక్రవారం 18.05మిల్లీమీటర్ల వర్షం కురిసింది. వర్షాలు విస్తారంగా కురియకపోవడంతో సందిగ్ధంలో ఉన్న రైతులన్నకు...మూడురోజులుగా కురిస్తోన్న ఓ మోస్తారు వర్షాలు ఊరటనిచ్చాయి. రెండురోజులుగా జిల్లా వ్యాప్తంగా వరి నాట్లు వేస్తున్నారు. ఓ మోస్తారు వర్షాలతో భూగర్భజలాలు పెరిగాయి. జిల్లాలోని కీసర, శామీర్‌పేట్, మేడ్చల్, ఘట్‌కేసర్ మండలాల్లో వరి నాట్లు పెరిగాయి. గత ఖరీఫ్ సీజన్ అనుభావాన్ని దృష్టిలో ఉంచుకుని, పంటలను సాగుచేసేందుకు రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సాధారణంగా 7081హెక్టార్లలో పంటలను సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అంచనాలు రూపొందించారు. ఇప్పటివరకు మొక్కజొన్న 961హెక్టార్లకు సాధారణ విస్తార్ణానికి గానూ 712హెక్టార్లలో సాగు చేశారు. అదేవిధంగా జొన్న 47హెక్టార్ల గానూ 42హెక్టార్లలో, కందులు 89హెక్టార్లకు గానూ 140హెక్టార్లలో, పెసర్లు ఒక హెక్టారుకు గానూ 20హెక్టార్లలో, పత్తి 125హెక్టార్లకు గానూ 58హెక్టార్లలో, సోయాబీన్ 11హెక్టార్లకు గానూ 9హెక్టార్లు, ఇతర పంటలు 2800హెక్టార్లకు గానూ 2300హెక్టార్లలో సాగు చేశారు. జిల్లాలో వరిని అధికంగా పండిస్తారు. 3052హెక్టార్లకు బుధవారం నాటికి జిల్లాలో489 హెక్టార్లలో నర్సరీ దశలోనే ఉండింది. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయశాఖ అంచనాల మేరకు నాట్లను వేశారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 6,500హెక్టార్ల వరకు ఈ సీజనల్లో పంటలను సాగు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన విత్తనాలు, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచారు. మండల కేంద్రాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘాల్లో (పీఏసీఎస్), పలు దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచారు.

ఉదయం, సాయంత్రం వేళల్లో మేఘాలు దట్టంగా కమ్ముకుని చిరుజల్లుతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. రెండు మిల్లీమీటర్ల నుంచి 10మిల్లీమీటర్లకు పైగా వర్షం కురుస్తుంది. ఈ వారం రోజుల్లోగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పెసర్లు, ఉలువలు, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగతోపాటు కూరగాయల పంటలను సాగుచేసుకునే అవకాశం ఉంది. దీంతో రైతులు ఆరుతడి పంటలను సాగుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

కూరగాయల పంటలకూ ఊరట...

జిల్లాలోని కీసర, శామీర్‌పేట్, మేడ్చల్ మండలాల్లో తీగజాతి, ఆకుకూరల పంటలను అధిక మొత్తంలో సాగుచేస్తారు. ఒక్కో గ్రామాల్లో దాదాపు ఐదారువేల ఎకరాల్లో కాకర, దొండ, పొట్ల, బీర తదితర పంటలను పండిస్తారు. ఖరీఫ్‌లో సరిపడ వర్షాల్లేకపోవడంతో పంటలు ఎండుముఖం పట్టాయి. మూడు రోజులుగా కురుస్తోన్నవర్షాలతో ఈ పంటలకు ఎంతో మేలు చేకూరిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'సంక్షేమం'లో దూసుకుపోతోన్న తెలంగాణ

●మానవ సంపద ఆరోగ్యంగా ఉండాలి● పూడూరులో మొక్కలు నాటిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

మేడ్చల్: మానవ సంపదను కాపాడుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకవైపు సంక్షేమంతో పాటు మరోవైపు హరితహారాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం పూడూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, అభిమన్యు పరిశ్రమలో డిప్యూటీ స్పీకర్ మొక్కలు నాటారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అనేక సంక్షేమ పథకాలను చేపట్టినట్లు తెలిపారు. 3వ విడత హరిత హారంను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఈ ఏడాది 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకుపోతున్నట్లు వివరించారు. గత నెల 12న కరీంగనర్‌లో ఒకే రోజు లక్ష మొక్కలు నాటి అందరికి స్ఫూర్తినినిచ్చామన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా ఈసారి మొక్కలు నాటడమే కాదు రక్షించుకోవాలనే ఉద్దేశంతో హరితపరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారంలో ఓ రోజు గ్రీన్‌డేగా ప్రకటించుకుని గ్రీన్‌డే రోజు ఎన్ని మొక్కలు పరిరక్షించామనే లెక్కలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సీడ్ బాల్స్‌ను తయారు చేసి అటవీ ప్రాంతంలో వంద కోట్ల మొక్కలను నాటాలనే ఉద్దేశంతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మానవసంపద విలువైనదని అది ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆరోగ్యంగా లేకపోతే రాష్ట్రానికి దుర్భిక్షం వస్తుందని సుభిక్షం రాదని రాష్ట్రాన్ని ఆరోగ్యంగా ఉంచాలనే హరితహారం కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన తెలంగాణా రాష్ట్రాన్ని కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి డిప్యూటీ స్పీకర్ ధన్యవాదాలు తెలిపారు. కాగా డిప్యూటీ స్పీకర్‌కు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ స్పీకర్‌ను గ్రామ సర్పంచ్ కోల స్రవంతి, ఎంపీటీసీ భాగ్యశ్రీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంపీపీ విజయలక్ష్మీ, జడ్పీటీసీ శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు, ఆర్డీవో హన్మంత్‌రెడ్డి, ఎండీవో దేవసహాయం, తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులతో ముచ్చటిస్తున్న డిప్యూటీ స్పీకర్

బడులు బంద్.. బార్లు ఓపెన్

●విద్యార్థుల త్యాగాలతోనే తెలంగాణ

●కేజీ టూ పీజీ వాగ్ధానం విద్యార్థుల ఓట్ల కోసమే

● సమస్యలు షరిష్కారం కాకుంటే లక్ష మంది విద్యార్థులతో సచివాలయం ముట్టడి

●టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి

కరన్‌కోట్: బడులు బంద్ చేసి బార్లు ఓపెన్ చేస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని టీఎన్ఎస్ఎఫ్ (తెలుగునాడు స్టుడెంట్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షులు మధుసుధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం తులసి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థి పోరు గర్జనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 99 జీవోను వెంటనే ఎత్తి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తానే తెలంగాణ సాధించానని గొప్పలు చెప్పడం సరికాదని, విద్యార్థులు త్యాగాలతోనే తెలంగాణ సాధ్యమయిందని ఆయన వివరించారు. కేజీ టూ పీజీ వాగ్దానం ఒట్టి కల్పింతమేనని, విద్యార్థుల ఓట్లు దండుకోవడం కోసమే మోసపూరిత వాగ్దానాలు చేయడం టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. విద్యార్థులకు సమస్యలకు సంబంధించి స్కాలర్‌షిప్, 1700 కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించని పక్షంలో సెప్టెంబర్ మొదటి వారంలో లక్ష మంది విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు సుబాష్‌యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం టీడీపీ చంద్రబాబునాయుడు హయాంలో హైదరాబాద్‌ను ఐటి నగరంగా మారిస్తే నేడు టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ నగరాన్ని డ్రగ్స్ నగరంగా మార్చిందని విమర్శించారు. జిల్లాకు ఒక మెడికల్, నియోజకవర్గానికి ఒక ఇంజనీరింగ్ కాలేజిలను ఏర్పాటు చేస్తామని నేడు ప్రభుత్వం అది మరిచిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమ్యసలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని అన్నారు. ఎన్నికల సమయంలో చదువుకున్న నిరుద్యోగలుకు లక్ష ఉద్యోగలను కల్పిస్తామని మాట ఇచ్చి ఇప్పటివరకు ఒక్క పోలీస్‌శాఖలో మాత్రమే తూతుమంత్రంగా నియామకాలు చేపట్టి చేతులుదుల్పుకుందని పేర్కొన్నారు. టీడీపీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన నడుస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వ పాలన పెద్ద అబద్దాల పుట అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ తనకుతాను జాతిపితగా ఊహించుకోవడం సరి కాదని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తన వద్దకు వస్తే విద్యార్థుల పక్షాన ఉండి ఎలాంటి పోరాటాలకైన సిద్ధమేనని చెప్పారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగరాజు, టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుమిత్‌గౌడ్, టీడీపీ యువనాయకులు రుద్రుపాటీల్, పటేల్‌ప్రవీణ్, చంటి యాదవ్, ఎర్రం శ్రీధర్, రజినికాంత్, సంజీవ్‌రావ్, టీఎన్ఎస్ఎఫ్ తాండూరు నాయకులు అజయ్‌రెడ్డి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న విద్యార్థులు

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. శ్రీ కృష్ణజన్మాష్టమి రోజున సెలవు దినం కావడంతో ముందుగానే పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణాష్టమి విశిష్టత గురించి ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషదారణలతో అలరించారు. చిన్నారుల వెన్నముంతలు, పిల్లనగ్రోవిలతో చూడముచ్చటగా కన్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎదుట ఉత్సాహంగా ఉట్లుకొట్టె కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్, అకాడమిక్ అడ్వైజర్ జిల్లెల్ల సుదర్శన్‌రెడ్డి, కరస్పాండెంట్ జిల్లెల్ల సుజాతరెడ్డి, డైరక్టర్ చుక్క గాయత్రి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి పాఠశాలలో...

ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రాధ, కృష్ణుడు, గోపికల వేషదారణలతో విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాఫీజ్, వైస్ ప్రిన్సిపాల్ విఠల్, ఇన్‌చార్జి మాధురి, డైరక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రానంద్, వాసశ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వెన్న ముంతతో గోపిక